సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం | 3 | అక్టోబర్ | 2024 | పేజీలు : 20



## శ్రీ భద్రకాళి అమ్మ వారికి హరిద్రాభిషేకం



2 లో



ఒక్కేసి .... పువ్వేసి !

మొదలైన పూల పండుగ

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆడి పాడిన ఆడపడుచులు

వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ, మేయర్, కలెక్టర్





# పూల వనం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 02, ఆడపడుచులు ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండుగ బుధవారం ఘనంగా మొదలైంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆడ పడుచులు ఉదయం నుంచే పూల సేకరణలో నిమగ్నం కాగా సాయంత్రానికి అందమైన ఆకృతుల్లో బతుకమ్మలను సిద్ధం చేశారు. అనంతరం కుటుంబీకులు, బంధువులు , స్నేహితులతో కలిసి సమీపంలోని ఆలయాలు, కాలనీల్లోని, పార్కులకు చేరుకుని బతుకమ్మ లను ఓ చోటకు చేర్చి కోలాటం ఆడుతూ మిగతా 2లో..

## ధర్యాప్తులో మచ్చ తొలిగేనా..

ముప్పై ఏళ్లుగా కాంగ్రెస్ ను నమ్ముకున్నందుకు ఫలితం

స్వంత పార్టీ అధికారంలోకి వచ్చాకే ప్రత్యేక దాడి

వారం రోజులుగా కన్నీరు పర్యంతంలో కాంగ్రెస్ కుటుంబం

వారం గడుస్తున్నా పోలీస్ ఉన్నతాధికారి ధర్యాప్తు

ఉన్నతాధికారి ధర్యాప్తులో 'మచ్చ' తొలిగేనా



7 లో



2 లో

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో

## తీవ్ర విషాదం

పిడుగుపాటుకు ఆత్మకూరు లో ఇద్దరు మహిళలు, రేగొండ లో ఒకరు మృతి



2 లో

## శ్రీ భద్రకాళి అమ్మ వారికి హరిద్రాభిషేకం



భద్రకాళి ఆలయంలో అంగ రంగ వైభవంగా అంకురార్పణ పూజలు

హనుమకొండ, అక్టోబర్ 02, మేజర్ న్యూస్ : శ్రీభద్రకాళి అమ్మ వారికి భక్తులు సమర్పించిన 40 కిలోల స్వచ్ఛమైన హరిద్రా చూర్ణంతో అమ్మవారికి హరిద్రాభిషేకంఅంగ రంగ వైభవంగా నిర్వహించారు. వరంగల్ నగరంలోని శ్రీ భద్రకాళి ఆలయంలో దేవీ శరన్నవరా త్రోత్సవాలను పురస్క రించుకుని బుధవారం అంకురార్పణ పూజలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం అమ్మ వారికి నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అమ్మ వారికి జగత్ప్రసూతికా అలంకారం జరిపి భక్తులకు అమ్మ వారి హరిద్రా దర్శనాన్ని జరిపారు. 40 కిలోల హరిద్రా చూర్ణంతో అమ్మ వారికి హరిద్రాభిషేకం అంగ రంగ వైభవంగా నిర్వహించారు.

## పూల వనం



మొదటి పేజీ తరువాయి..

బతుకమ్మ పాటలు పాడుతూ సంబరంగా గడిపారు. దీంతో ఎక్కడ చూసినా పండుగ సందడే కనిపించింది. రామ రామ రామ ఉయ్యాలో.. రామనే శ్రీ రామ ఉయ్యాలో అంటూ పూల పండుగను ఉమ్మడి జిల్లా



వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. వరంగల్ కొత్తవాడ తోట మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లాలో తీవ్ర విషాదం

పిడుగుపాటుకు ఆత్మకూరు లో ఇద్దరు మహిళలు, రేగొండ లో ఒకరు మృతి

ఉమ్మడి బ్యూరో వరంగల్, అక్టోబర్ 02: ఉమ్మడి వరంగల్ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. బుధవారం సాయంత్రం ఉరుములు మెరుపులు వచ్చి వర్షం పడింది. అయితే పిడుగులు పడడంతో హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం చౌల్లపల్లి గ్రామంలో ఇద్దరు మహిళ కూలీలు మృతి చెందారు. అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రగయ్యపల్లిలో వ్యవసాయ కూలీ పిడుగుపాటుతో కుప్పకూలిపోయింది. చౌల్లపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు కూలీలు ఇటకాల నిర్మల, సోలంక రమ వ్యవసాయ పనులకు వెళ్లి వస్తుండగా.. కల్లు మండువ వద్దకు చేరుకోగానే ఒక్కసారిగా పిడుగుపడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. నిర్మల, రమ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రంగయ్యపల్లికి చెందిన లక్ష్మి భర్తతో కలిసి వ్యవసాయ భూమిలో మిరప తోటకు పిండి చల్లుతుంది. ఈ క్రమంలో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులు వచ్చి వర్షం రావడంతో పిడుగుపాటుకు గురైంది.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

కాటారం, అక్టోబర్ 02, మేజర్ సూర్య న్యూస్: ఇందిర మహిళ శక్తి పథకంతో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం కాటారం మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం మహిళా శక్తి పథకం ఆర్థిక చేయూతనందించి ప్రోత్సహిస్తుందని అన్నారు. సమాజంలో మహిళా శక్తిని ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్లు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కల్పించడంలో ఒక పెద్ద మైలురాయిగా నిలుస్తాయని , గ్రామీణ మహిళ ఆర్థిక వ్యవస్థకు పునాది వంటిదని అన్నారు. మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. జిల్లా కలెక్టర్





రాహుల్ శర్మ మాట్లాడుతూ క్యాంటీన్ల ప్రాముఖ్యత, మహిళల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే విధానాలు, మహిళ శక్తి పెంపుదలకు ఈ కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. జిల్లాలో ఉన్న మహిళలు మహిళ శక్తి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని మహిళలందరూ ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయితే ప్రకాశ్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, జెడ్పి సీఈవో విజయలక్ష్మి, డి ఆర్ డి ఓ అవినాష్, డిపిఓ నారాయణ, ఎంపీడీఓ అడ్డూరి బాబు, తాసిల్దార్ నాగరాజు, ఎంపీఓ వీరస్వామి, మండల అధ్యక్షులు వేము నూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య కొత్తపల్లి మాజీ సర్పంచ్ రఘురాం నాయక్, ఏపిఎం లవ కుమార్, సీసీలు లక్ష్మి, విజిత, నాగరాజు, లక్ష్మణ్, స్వర్ణలత, కొమురయ్య, వెంకటస్వామి, సిఏలు,మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సుదీర్ఘ విరామం తర్వాత ఎట్టకేలకు ఎస్బిఐ ఎటిఎం దొంగతనాన్ని చేదించిన పోలీస్ శాఖ

**నిందితులపై ఆరు నెలలుగా నిఘా పెట్టిన పోలీస్ శాఖ**

**నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు**

**ప్రధాన నిందితుడితో దొంగతనం ఎలా చేశారని అంశంపై**

**అతడితో మరల చిత్రీకరించిన పోలీసులు**

**నేరేస్తులను పట్టుకున్నారని వార్త తెలియడంతో**

**సంతోషించిన మండల ప్రజలు**

**ఇలాంటివి పునర్వ ృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని**

**పోలీసులకు ప్రజల విజ్ఞప్తి**

బయ్యారం అక్టోబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల కేంద్రంలో గత ఆరు నెలల క్రితం మహబూబాబాద్ టు భద్రాచలం ప్రధాన రహదారిపై ఎస్బిఐ ఎటిఎం చోరీకి గురువు కావడం మండల ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపాటు గురిచేసింది. ఆ దొంగతనం ఎవరు చేశారు ఎలా చేశారు అనే కోణంలో పోలీస్ శాఖ ఎంతో చాకచక్యంగా వ్యవహరించి అన్ని ఆధారాలు సేకరించి సుదీర్ఘ విరామం తర్వాత నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం.దొంగతనం





చేసిన నిందితులలో ప్రధాన నిందితుడు అబ్దుల్ గనిని చోరీ చేసిన ఏటీఎం కి తీసుకొచ్చి దొంగతనంలో ఏ,ఏ కోణాలలో చేశారో, మరల చేసి చూపించాలని పోలీసులు అతని చెప్పగా, పోలీస్ ఉన్నతాధికారుల సమక్షంలోనే ఆరోజు రాత్రి ఏ సమయంలో ఎలా వచ్చారో,ఎన్ని గంటలకు రెక్కీ ఆపరేషన్ నిర్వహించారో అనే విషయాన్ని ఉన్నత అధికారులకు వివరిస్తూ ఏటీఎంలోకి ఎలా చొరబడ్డామో ఏటీఎంలో ఉన్న మిషన్, లాకర్లను అత్యాధునిక పరికరాలను ఉపయోగించి ఎలా కట్ చేశారో అనేది విషయాన్ని పోలీసులకు కళ్ళ కట్టినట్టుగా చూపించాడు. ప్రధాని నిందితుడు అబ్దుల్ గని దొంగతనం పని తీరును చూసి పోలీసులు ఒక్కింత ఆశ్చర్యాన్ని గురి అయ్యారు. ఇలాంటి నేరాలు ఎక్కడెక్కడ చేస్తున్నారు,ఎందుకు చేస్తున్నారని విషయంపై ఆరా తీస్తున్నట్లు పోలీసులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఎస్బిఐ ఏటీఎం దొంగతనానికి పాల్పడ్డ నిందితులను పోలీసులు అరెస్టు చేశారనే విషయాన్ని తెలుసుకున్న మండల ప్రజలు పోలీసుల పనితీరును చూసి సంతోషాన్ని వ్యక్తపరిచారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు కఠిన చర్యలు తీసుకోవాలని నిందితులు కాజేసిన డబ్బును రికవరీ చేసి బ్యాంకులో జమ చేసి ప్రజల డబ్బును ప్రజలకు చేర్చాలని స్థానిక ప్రజలు కోరారు.

# మహాత్మా గాంధీ సేవలు మరువలేనివి



**-శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్**

**-స్వతంత్ర ఉద్యమాల్లో గాంధీ చేసిన ఉద్యమాలు వెలకట్టలేనివి**

**-ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు**

**-గాంధీజీ చూపిన మార్గాలు**

**ఎందరికో ఆదర్శప్రాయం: కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్2,మేజర్ న్యూస్(సూర్య): మహాత్మా గాంధీ సేవలు మరువ లేనివని మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ కొనియాడారు.జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరం లోకలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు లు హాజరయ్యారు.ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథి ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ అతి సామాన్య కుటుంబంలో జన్మించి ప్రపంచంలో అత్యున్నతమైన యూనివర్సిటీ నుండి లా డిగ్రీ పూర్తి చేశారని, భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో తెల్లవారి పై శాంతి, అహింస మార్గాల ద్వారా దేశ ప్రజలను చైతన్యపరిచి స్వాతంత్రం సాధించడంలో కీలక భూమిక పోషించారని ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు, స్వతంత్ర ఉద్యమాల్లో గాంధీ చేసిన ఉద్యమాలు వెలకట్టలేనివి ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో గాంధీజీ గురించి ఎంత మాట్లాడినా తక్కువే అవుతుందని, స్వతంత్ర ఉద్యమంలో ఆయన చేసిన ఉద్యమా లువెలకట్టలే నివాన్నారు. మహాత్ముల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను జరుపుకోవడం ద్వారా వారు చేసిన సేవలను ఎప్పటికీ స్మరించుకోవ చ్చన్నారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూప్రపంచ దేశాలలో భారతదేశానికి అత్యున్నతమైన పేరు ఉందని అందులో గాంధీజీ గారు చూపిన మార్గాలు ఎందరికో ఆదర్శప్రాయం అని,ఆయన జీవన ప్రమాణాలు, మార్పు, నీతి,నిజాయితీ, శాంతి, అహింస, ఆయన జీవితమే ఒక మెసేజ్ గా సిద్ధాంతంగా ముందుకు సాగాలని కలెక్టర్ కోరారు.అంతకు ముందు మహబూబాబాద్ పట్టణంలోని గాంధీ పార్క్ లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి , వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీ మార్గం అనుసరణీయం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 02 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి పట్టణంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ జయంతిని జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించి గాంధీజి చిత్రపటానికి అధికారులతో కలిసి ఎస్పీ కిరణ్ ఖరె పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ చూపిన బాట అనుసరణీయమని, అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్రం సాధించిన ఘనత గాంధీదేనన్నారు. ప్రతి ఒక్కరూ సహనం, ఓర్పుతో ఉంటే సమాజమంతా శాంతియుతమవుతుందని,





ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, ధర్మం, అహింసా మార్గాలు ప్రతిఒక్కరూ అనుసరించాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి బోనాల కిషన్, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, ఆర్ఎస్ఐ శివ, సీసీ ఫసియొద్దీన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ లో గాంధీ జయంతి వేడుకలు

వేలేరు అక్టోబర్ 02 సూర్య న్యూస్ : మండల కేంద్రంలో మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ ఏ సురేష్ ఘనంగా నిర్వహించారు. గాంధీ ఫోటో కి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పోలీస్ లు జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు పట్టు గొమ్మ బతుకమ్మ

**పాలకుర్తి నియోజవర్గ ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు**

**ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి**



తొర్రూరు అక్టోబర్ 02 మేజర్ న్యూస్( సూర్య): తొర్రూరు ఎం ఎల్ ఏ యశస్వినీ రెడ్డి పాలకుర్తి నియోజక వర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాలకుర్తి నియోజక వర్గ మహిళా మణుల కు ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలి పినారు.మన పూల పండుగ బతుకమ్మ పండుగ అని పూల ను పూజించే పండుగ బతుకమ్మ అని అన్నారు.ఆడ బిడ్డలు అందరు ఒక కాడ గుమ్మి కూడి ఆడి పాడే పండుగ అని అన్నారు. అలాగే తెలంగాణ ప్రజలందరికీ ఎంగిలి పూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు.తెలిపినారు

## మండల ప్రజా పరిషత్ లో గాంధీ జయంతి వేడుకల

**నివాళులర్పించిన ఎంపీడీవో నల్ల శ్రీవాణి**



చెన్నారావుపేట అక్టోబర్ 2 (సూర్య మేజర్ న్యూస్): మహాత్మా గాంధీ జయంతి వేడుకలను చెన్నారావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి ఎంపీడీవో నల్ల శ్రీవాణి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మహాత్మా గాంధీ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ ఆయేషా పర్వీన్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, టైపిస్ట్ రజిత, గొల్లపల్లి పంచాయతీ కార్యదర్శి జ్యోతి, గ్రామపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు రమేష్, సందీప్, ప్రణవ్, ఆఫీస్ సబార్డినేట్లు నీల, సారంగం, తదితరులు పాల్గొన్నారు.



## పిడుగుపాటుతో ఇద్దరు మహిళల మృతి

### చౌల్లపెల్లి గ్రామంలో విషాదం

ఆత్మకూర్ అక్టోబర్ 02, (సూర్య న్యూస్): వాతావరణంలో మార్పులు వలన ఈదురుగానలులతో తోపాటు ఉరుముల మెరుపులతో పిడుగు పాటు వల్ల ఇద్దరు మహిళలు మృతి చెందిన సంఘటన ఆత్మకూరు మండలం చౌల్లపెల్లి లో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... ఇటుకాల నిర్మల, సోలంక రమ, వ్యవసాయం పనుల నిమిత్తం పత్తి చేల్లో పత్తిరి సమకూర్చుతుండగా ఈదురు గాలులతో వర్షం వస్తుండగా సమీపంలోని చెట్టుకిందకు వెళ్లారు, ఈ క్రమంలో ఉరుములతో కూడిన పిడుగు చెట్టుకింద ఉన్న మహిళలపై పడడం చేత అక్కడికక్కడే మృతి చెందారన్నారు. విషయం తెలుసుకున్న ఆత్మకూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## బీఫార్మసీ విద్యార్థినిపై అత్యాచారం

### హోటల్ కు తీసుకెళ్లి మూకుమ్మడి అత్యాచారం

### స్నేహం ముసుగులో మద్యం తాగించి ఆపై సేవించి

వరంగల్ క్రైం సెప్టెంబర్ 2 సూర్య న్యూస్: స్నేహ పూర్వక పార్టీల పేరుతో విలాశాలకు అడ్డాగా ఓయో రూములు మారుతున్నాయి. బర్త్ డే, ఇతర పార్టీల పేరుతో సామూహిక హత్యాచారాలు, వ్యక్తగత దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల జరిగిన సంఘటన చూస్తుంటే ఔనసే సందర్భం ఏర్పడుతుంది. బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్న ఓ విద్యార్థిని పై ఇద్దరు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత నెల 15వ తేదీన ఓ అమ్మాయిని ముగ్గురు వ్యక్తులు నమ్మించి ఓ కారులో నగరంలో హోటల్ లోని ఓయో రూంకి తీసుకెళ్లి ఆ అమ్మాయికి బీర్లు తాగించి అమ్మాయిపై ఇద్దరు వ్యక్తులు లైంగిక దాడి చేశారనే విద్యార్థిని ఇంతేజార్గంజ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఆ విద్యార్థిని బొల్లికుంట వాగ్దేవిలో బీ ఫార్మసీ చేస్తూ కాలేజీ సమీపంలోని ఓ ప్రైవేటు హాస్టల్లో ఉంటున్నట్లు అదే కాలేజీలో భూపాలపల్లికి చెందిన ఇద్దరు అబ్బాయిలు చదువుతున్నట్లు తెలుస్తోంది. పోలీసుల అదుపులో ఓ నిందితుడు ఉన్నట్లు మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు సమాచారం. ఫిర్యాదు పై ఇంతేజార్గంజ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మహాత్మా గాంధీ ఆశయాలను, ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 2 (మేజర్ న్యూస్): జాతీపిత మహాత్మాగాంధీ ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధవారం మాహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన గాంధీ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ములుగు జిల్లా కేంద్రం లోని గాంధీ పార్కు వద్ద ఉన్నా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి సత్కరించారు.





ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాంతి, అహింస-సత్యాగ్రహం-ఆయుధాలుగా, సత్ మర్గములో దేశానికి స్వాతంత్ర్య సముపార్జ చేసిన మహానీయుడు మహాత్మగాంధీ అని కొనియాడారు. వారు చూపిన మార్గములో పయణించి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని అన్నారు. అనంతరం ములుగు ఏరియా ఆసుపత్రిలోని పేషెంట్లకు పండ్లను పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితుల గురించి సంబంధిత వైద్య అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంపత్ రావ్, కలెక్టరేట్ పరిపాలన అధికారి అల్లం రాజ్ కుమార్, ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ జగదీష్, వైద్య సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ స్టేడియం లో బ్లడ్ డొనేషన్ క్యాంప్

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 02, మేజర్ న్యూస్(సూర్య): బుధవారం కాలేజ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ స్టేడియం నందు బ్లడ్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్, భూక్యా మురళి నాయక్ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి వారిని స్మరించుకున్న ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవితంలో ఆరోగ్యాన్ని శ్రద్ధ వహించకపోతే, ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఉన్నట్టుండి ఈ మధ్యకాలంలో చిన్న పెద్ద అనే భేదం లేకుండా గుండెపోటుతో చనిపోతున్నారు, ఇటువంటి తరుణంలో ఆరోగ్యంగా కాపాడుకునే బాధ్యత, డాక్టర్ గా ప్రాణం విలువ తెలిసిన వాడిగా చెప్తున్నాను మీ కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండే మీరు మీ యొక్క ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు.అదే విధంగా ప్రతి మనిషి ఆరు నెలలకు ఒక్క సరి రక్తాన్ని ఇవ్వడం వల్ల ఒక మనిషిని బ్రతికించిన వారవుతారు అలాగే వారు కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారుఈ సందర్భంగా గాంధీ జయంతిని పురస్కరించుకొని బ్లడ్ క్యాంప్ నిర్విస్తున్నటువంటి కాలోజి వాకర్స్ అసోసియేషన్





సభ్యులందరికీ బృహత్తరమైన కార్యక్రమానికి ఆహ్వానించినందుకు హృదయపూర్వక ధన్యవాద ములు.ఈ కార్యక్రమంలో కాలోజీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అలాగే కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ పలు వార్డుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి నిరుపేదలకు వరం

### కాంగ్రెస్ ప్రభుత్వం లోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు

### దసరా పండుగ కానుకగా నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

శాయంపేట, అక్టోబర్ 2, ( సూర్య న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, మహిళల పేరు మీదనే ఇందిరమ్మ ఇండ్ల జారీ లాంటి పథకాలు అమలు చేస్తూ మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం తహసిల్దార్ కల్వల సత్యనారాయణ అధ్యక్షతన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పుతో అప్పగించిందని, అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందజేస్తూ, ఉద్యోగులకు వేతనాలు అందిస్తూ, 200 ఉచిత కరెంటు బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తూ, మహిళల ప్రయాణ బిల్లులను ఆర్టీసీకి చెల్లిస్తూ, అభివృద్ధి పనులను కూడా చేస్తున్నట్లు తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం నిరుపేదలకు వరమని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రజా పాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామని) గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నిజాయితీగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, రాబోయే రోజులలో మెరుగైన సేవలు అందిస్తారని అన్నారు. ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా దొడ్డు బియ్యం సరఫరా చేస్తుండగా బ్లాక్ మార్కెట్లో 30 రూపాయల అమ్ముకుంటున్నారని,ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లడంతో జనవరి 3 నుండి సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచినట్లు గుర్తు చేశారు. దసరా పండుగకు రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు మహిళల పేరు మీద ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, 400 చదరపు గజాలలో ఇల్లు కట్టుకోవాలని, పూర్తి నిరుపేదలు ఇల్లు కట్టుకోలేని వారికి నేనే కట్టిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం 62 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను



పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, ఎంపీడీవో ఫణీచంద్ర, ఎమ్మార్వై శరత్ కుమార్, ఏఆర్ఐ రమేష్, పరకాల ఏఎంసి డైరెక్టర్లు శానం కుమారస్వామి, వైద్యుల వెంకట రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయిని సంపత్ రావ్ లు పాల్గొన్నారు.





# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను జార్ఖండ్ నుండి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

### హాజరైన మహబూబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### ఏటూరు నాగారం ప్రాజెక్టు డైరెక్టర్ చిత్రా మిశ్రా

కొత్తగూడ అక్టోబర్ 02 (మేజర్ న్యూస్ (సూర్య): కొత్తగూడ మండలం,లోని పోగుల్లపల్లిలో బుధవారం రోజున ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను జార్ఖండ్ నుండి వర్చువల్ విధానం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఏటూరునాగారం ప్రాజెక్టు డైరెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అత్యున్నత ప్రమాణాలతో సుమారు 40 కోట్ల వ్యయంతో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కో- ఎడ్యుకేషన్





స్కూల్ నిర్మాణం జరిగిందని (23 )మంది ఉపాధ్యాయని ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రస్తుతం500మందివిద్యార్థులకు విద్యతోపాటు, క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల నైపుణ్యతలను వెలికి తీయడానికి అత్యుత్తమమైన విద్యా బోధనలు అందించడం జరుగుతుందన్నారు, కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి ప్రదర్శనలు, ఆకట్టుకున్నాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆర్డీవో అలివేలు, మండల ప్రత్యేక అధికారి సురేష్ , జిల్లా పరిషత్ సీఈవో నర్మద, ఆర్సిఓ హరి సింగ్, ప్రిన్సిపాల్ అజిత్ కుమార్ సింగ్, తాహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## గాంధీ మార్గం అనుసరణీయం

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి అక్టోబర్ 02, మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ సత్యం, అహింస, సత్యాగ్రహ మార్గాలను అనుసరించి దేశానికి స్వాతంత్రం తీసుక వచ్చారని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో ని గాంధీజీ విగ్రహానికి ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి.ప్రావీణ్య,డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలతో దేశానికి స్వాతంత్రం సాధించి ప్రపంచానికి ఆదర్శంగా గాంధీజీ నిలిచారని పేర్కొన్నారు.కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలి

### నేటి నుండి 7 వ తేదీ వరకు సర్వే

### సర్వే కోసం నోడల్,స్పెషల్ అధికారుల నియామకం

### పైలట్ ప్రాజెక్టు కింద కుటుంబాల ఎంపిక పూర్తి చేయాలి

### రెవిన్యూ, పంచాయతీ, మున్సిపల్, మెడికల్ శాఖల అధికారులు సమన్వయముతో పని చేయాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



జనగామ, అర్బన్ అక్టోబర్ 02, మేజర్ న్యూస్: బహుళ ప్రయోజనాలు చేకూర్చే లక్ష్యంతో ప్రభుత్వం డిజిటల్ కార్డులు జారీ చేసే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలోని నియోజకవర్గాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన కుటుంబ డిజిటల్ కార్డుల గుర్తింపు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వర్తించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అక్టోబర్ 3 నుంచి 7 వరకు అయిదు రోజుల పాటు జరిగే ఈ సర్వే ప్రక్రియ ని క్షేత్రస్థాయిలో అధికారులు ప్రతీ ఇంటికి వెళ్లి ఆయా కుటుంబాల సమగ్ర వివరాలను సేకరించి నమోదు చేయాలని సూచించారు.ఇందుకోసం నోడల్ అధికారులను , కో ఆర్డినేషన్ అధికారులను , క్షేత స్థాయి లో వివిధ శాఖల అధికారులతో బృందాలను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. జనగాం కి సంబంధించి జనగాం మండలం పెద్ద తండాలోని 138 కుటుంబాలను ఎంపిక చేసిఎంపీడీఓ, ఏఆర్ఐ జనగామ, పంచాయతీ సెక్రటరీ, ఫీల్ అసిస్టెంట్, ఆశ అంగన్వాడీ వర్కర్ లతో కూడిన ఒక బృందం సభ్యులు సర్వే లో పాల్గొంటారని చెప్పారు. వీరికి నోడల్ అధికారిగా డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కో ఆర్డినేషన్ అధికారి జెడ్పి సీఈఓ సరిత వ్యవహరిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. జనగామ మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చే 24 వ వార్డులోని పాత బీట్ బజారు, కుర్మ వాడ, నాగులకుంట లోని 423 కుటుంబాలలో సర్వే జరుగుతుందని, నోడల్ అధికారిగా జనగామ ఆర్డీఓ కొమురయ్య అలాగే కో ఆర్డినేషన్ అధికారిగా జిల్లా పరిషత్ సీఈవో సరిత ఉంటారని చెప్పారు. క్షేత్ర స్థాయి లో మున్సిపల్ కమిషనర్, మేనేజర్, తహసీల్దార్, ఎమ్మార్సై,రెవిన్యూ , మున్సిపల్ కి సంబందించిన అధికారులతో కూడిన 3 టీమ్స్ ఉంటాయన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం కి సంబందించి రఘునాథ్ పల్లి మండలం లోని కన్నాయిపల్లి లో 196, మాధారం గ్రామం లో 178 కుటుంబాలను ఎంపిక చేసి జనగాం ఆర్డీఓ ను నోడల్ అధికారిగా, కో ఆర్డినేషన్ అధికారిగా డీపీఓ స్వరూప ను అలాగే క్షేత్ర స్థాయి లో తహసీల్దార్ , పంచాయతీ సెక్రటరీ, ఫీల్ అసిస్టెంట్, అంగన్వాడీ,ఆశ వర్కర్ లతో కూడిన రెండు టీమ్స్ ను నియమించినట్టు చెప్పారు.పాలకుర్తి కి సంబందించి పాలకుర్తి మండలం రాఘవాపురం గ్రామంలోని 165 కుటుంబాలని ఎంపిక చేసి స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ వెంకన్న నోడల్ అధికారిగా, డి. ఆర్. డి. ఓ పి. డి వసంత కో ఆర్డినేషన్ అధికారిగా,మండల తహసీల్దార్, ఏ ఆర్ ఐ, పంచాయతీ సెక్రటరీ, ఫీల్ అసిస్టెంట్, ఆశ, అంగన్వాడీ వర్కర్ లతో కూడిన రెండు బృందాలు ఈ సర్వే లో పాల్గొననున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ ప్రక్రియ కోసం జరిగే ఈ సర్వేను పకడ్బందీగా, పక్కా కార్యాచరణతో ప్రతీ అధికారి ముందుకు వెళ్లాలని, కుటుంబ సభ్యుల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఎంపిక చేసిన కుటుంబాలకి సంబందించిన పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే సందర్భంగా ఫ్యామిలీ ఫొటోను సేకరించడం తప్పనిసరి కాదని, ఫొటో కోసం ఎవరినీ ఒత్తిడి చేయరాదని కలెక్టర్ స్పష్టం చేశారు.

### గాంధీ 'ఐకమత్యం' పునాదులతోనే

# నేటి శాంతి వెలుగులు

భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 02 మేజర్ న్యూస్ సూర్య: మహాత్మాగాంధీ చూపిన ఐక్యమత్యా పునాధులతోనే నేటి శాంతి వెలుగులని కలెక్టరేట్ పరిపాలన అధికారి ఖాజా అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి గన నివాళులర్పించారు. అనంతరం ఏవో ఖాజా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, అహింస సిద్ధాంత పితామహుడు అయిన మహాత్మా గాంధీ ఆదర్శాలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని



అన్నారు. గాంధీ ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని నేటి సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం విస్తరించేలా చేయడంలో యువత ముఖ్య పాత్ర వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతిపిత గాంధీజయంతి వేడుకలు

ఖానాపురం అక్టోబర్ 02,సూర్య మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, కొత్తూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు జాతిపిత మహాత్మా గాంధీ 150వ జయంతి వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని కొత్తూరు గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించరని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, ధర్మం, అహింసా మార్గాలు ప్రతిఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ సొంటి లక్ష్మణ్ టిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జాటోత్ సదర్ లాల్ గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోత్ రమేష్ పార్టీ నాయకులు జాటోత్ బాలు నాయక్,బుస అశోక్, రాంప్రసాద్, భాష బోయిన చంద్రయ్య, పట్టపురపు రాజ్ కుమార్, మజ్జిగ కుమార్, పోతురాజు కుమార్,శీలం భిక్షపతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## నాన్న ఆకాంక్షని నేరవేర్చా

### తండ్రి మరణాన్ని దిగమింగుకుని పరీక్ష రాసి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన విజయ్





డోర్నకల్ అక్టోబర్ 02: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ మండలం వెన్నారం గ్రామానికి చెందిన విజయ్ డిఎస్సిలో జిల్లా స్థాయిలో 46వ ర్యాంక్ సాధించి ప్రతిభ కనపరిచాడు.విజయ్ తండ్రి ప్రభాకర శాస్త్రి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. తండ్రి మరణించిన తదుపరి రోజు దుఃఖాన్ని దిగమింగుకుని పరీక్ష రాశాడు.పరీక్ష పాసై ఉద్యోగం సాధించడం పై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.విజయ్ తల్లి రమాదేవి గృహిణి, అన్న వినయ్ హైదరాబాద్లో ప్రవేట్ ఉద్యోగం చేస్తున్నాడు.తన తల్లిదండ్రుల కష్టానికి ప్రతిఫలం తాను సాధించిన ఈ ఉపాధ్యాయ ఉద్యోగం అని విజయ్ అన్నారు.

### గాంధీ జయంతికి గ్రామ సిబ్బందికి

## నిత్యావసర వస్తువులు పంపిణీ

### గ్రామ ప్రత్యేక అధికారి తాసిల్దార్ పి.కిరణ్‌కుమార్ గ్రామపంచాయతీ కార్యదర్శి సుప్రజ



ఖానాపురం అక్టోబర్ 2, సూర్య మేజర్ న్యూస్: ఖానాపూరం మండల కేంద్రంలోని ఖానాపూరం గ్రామ పంచాయతీ ఆవరణలో గాంధీ జయంతి పురస్కరించుకొని ఖానాపూరం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి పి. కిరణ్ కుమార్ చే గాంధీ జయంతి వేడుకలు నిర్వహించి ఈ సందర్భంగా గ్రామ పారిశుధ్య సిబ్బందికి దుస్తులు కొబ్బరి నూనె మరియు సబ్బులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏఎంసి వైస్ చైర్మన్ హరిబాబు,గ్రామ పంచాయతీ కార్యదర్శి సుప్రజ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు ఎంగిలిపూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే నాగరాజు



వర్ధన్నపేట అక్టోబర్02 (మేజర్ న్యూస్ సూర్య); తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే పూలను పూజించి, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని అలాంటి సంస్కృతి మన తెలంగాణలో ఉందన్నారు. మహిళలను గౌరవిస్తూ వారి ఔన్నత్యాన్ని చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అని ఈ తొమ్మిది రోజుల పాటు తీరొక్క పువ్వులతో బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకోనున్న ఆడపడుచులకు శుభాకాంక్షలు తెలిపారు.బతుకమ్మ పండుగ సందర్భంగా చెరువుల వద్ద ప్రజలందరూ కూడా జాగ్రత్తగా ఉంటూ, చిన్నారులను జాగ్రత్తగా చూసుకోవాలని గుర్తు చేశారు. బతుకమ్మ పండుగకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## నల్ల నరసింహులు స్ఫూర్తితో భూ పోరాటాలు కొనసాగిస్తాం

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య



పాలకుర్తి అక్టోబర్ 2 మేజర్ న్యూస్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు బహుజన భగత్ సింగ్ మన ప్రాంతం ముద్దుబిడ్డ నల్ల నరసింహులు స్ఫూర్తితో పేదలకు భూములు దక్కేవరకు పోరాడుదాం అని సిపిఐ ఎంఎల్ప లిబరేషన్ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య అన్నారు. బుధవారం నల్ల నరసింహులు జయంతిని పురస్కరించుకొని ఆ పార్టీ సారథ్యంలో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి నల్ల నర్సింహులు కూతురు అరుణ .ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ. సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ మార్గం లక్ష్మీనారాయణ. లతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా నల్ల నరసింహులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాయుధ పోరాట కాలం నాటి డిమాండ్లు ఇంకా నెరవేరాలేదని భూమి భుక్తి ,విముక్తి అత్యంత నిరుపేదలకు ఇంకా అందని ద్రాక్ష గానే మిగిలిందని ఆయన అన్నారు. ఐదేళ్లకోసారి పరిపాలన మారుతుంది. పాలకులు మారుతున్నారు తప్ప ప్రజల సమస్యలు మారలేదని ఆయన అన్నారు. 70 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇంకా పేదలు మరింత పేదలుగానే మిగిలి ఉన్నారని ఈనాటికి కూడా కనీస కూలి రేట్ల కోసం పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని. విద్యా, ఉద్యోగం ,వైద్యము, అంధక అనేకమంది పేదలు మరింత నిర్భాగ్యులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న కాలంలో పేదలను సమీకరించి నల్లా నరసింహులు స్ఫూర్తితో భూమి పంచి పేదలకు ఇండ్ల సమస్యలు పరిష్కారం అయ్యేదాకా పోరాడుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు రజిత. మాజీ వార్డు సభ్యులు ఎడవల్లి సోమ మల్లయ్య. ఎడవల్లి వెంకటేశ్వర్లు. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యులు మామిళ్ల సోమయ్య. తాళ్లపల్లి మల్లయ్య . మండల కార్యదర్శి కళింగరాజు. తూర్పాటి సారయ్య. సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

# అహింస మార్గాన్ని ఎంచుకొని అణగారిన వర్గాల అభ్యున్నతికి పోరాడిన వ్యక్తి మహాత్మా గాంధీ

### సమానత్వం, శాంతి కోసం చేపట్టిన గాంధీ సిద్ధాంతాలు ప్రేరణగా నిలిచాయి

### జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్




జనగామ అర్బన్, అక్టోబర్ 02, మేజర్ న్యూస్: స్వేచ్ఛ, సమానత్వం కోసం బ్రిటిష్ పాలన నుంచి భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన పూజ్యనీయులు బాపూజీ మహాత్మా గాంధీ అని, ఆ మహనీయుని అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ అన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయం లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 15వ మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అధికారులు, సిబ్బంది తో కలిసి అదనపు కలెక్టర్ గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమానత్వం, శాంతి కోసం గాంధీజీ చేపట్టిన పోరాటాలు,సిద్ధాంతాలు మనకు ప్రేరణగా నిలిచాయన్నారు. విదేశీ వస్తువులను బహిష్కరించాలని దేశం లో తయారయ్యే దుస్తులను మాత్రమే ధరించాలని ఆనాడు గాంధీజీ చేపట్టిన ఉద్యమ ఫలితమే ఈనాడు జాతీయ చేనేత దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. అహింస అనే ఆయుధంతో చేపట్టిన ఉద్యమాలు యావత్ ప్రపంచానికే స్ఫూర్తిగా నిలిచాయాన్నారు. ఆ మహనీయుని త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు గా పేర్కొన్నారు. గాంధీజీ కన్న కలలు సాకారం అయ్యేలా వారి అడుగుజాడల్లో నడుస్తూ స్వాతంత్ర్య ఫలాలను భవిష్యత్ తరాల వారికి అందేలా ప్రతి ఒక్కరం కృషి చేయాలన్నారు. పారిశుధ్యం మెరుగు కోసం జిల్లాలో చేపట్టిన స్వచ్ఛతాహి



కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు . గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని ఆనాడు గాంధీజీ కన్న కలలు సాకారం అవుతున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రవీందర్, వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, విద్యాశాఖ అధికారి రాము, పశుసంవర్ధక శాఖ అధికారి రాధా కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# ధర్యాప్తులో మచ్చ తొలిగేనా

వరంగల్ క్రైం అక్టోబర్ 2 సూర్య న్యూస్: మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ఓ కుటుంబానికి పార్టీ అధిఆరంలోకి వచ్చాకే అక్రమ కేసుల పాలూకావాల్సి వచ్చింది. అధికారిక పార్టీ కార్యక్రమంలో జరిగిన సంఘర్షనకు పోలీస్ అధికారి ఇష్టా రాజ్యాంగ కొట్టి చిత్ర హింసలు పెట్టడం నగరంలో చర్చనీయాంశంగా మారింది. పార్టీని నమ్ముకుని కండువా మోసినందుకు బాధిత కుటుంబీకులకు పోలీసుల దెబ్బలు మిగిలాయి. నమ్మిన పార్టీ నమ్ముకున్న నాయకుల ఆధిపత్య పోరులో ఓ దళిత కుటుంబం చితికి పోవడం వరంగల్ తూర్పు కాంగ్రెస్ లో కలకలం సృష్టిస్తుంది.



### క్యాడర్ పై కక్ష్య సాధింపులు

ఆజాం జాహి మిల్లులో విశ్రాంత ఉద్యోగి కొమ్ముల ఆశీర్వాదం కాంగ్రెస్ పై ఉన్న మక్కువతో వారసత్వంగా తన కొడుకు కొమ్ముల సందీప్ ను పార్టీ సేవకు అంకితం చేసాడు. ఈ ముప్పై ఏళ్లలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నుండి స్వరాష్ట్రం సిద్ధించి అధికార ప్రతీ పక్షాల ఒత్తిళ్లను తట్టుకుని తన కుటుంబం కాంగ్రెస్ జెండాను వదలలేదు. డివిజన్ అధ్యక్షులుగా కొనసాగుతూ ఇటీవల రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి తనవంతు కృషి చేసాడు. ఈమధ్య పార్టీలోకి వచ్చినవారు పార్టీలు మారి వచ్చిన వారు పెత్తనం చెలాయించి అక్రమ కేసులు బానాయించి సందీప్ ను చితక బాధడం ఆ కుటుంబం తట్టుకోలేక పోతోంది.



### గొడవతో సంబంధం ఏంటి

ఇటీవల 21వ డివిజన్ లో చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జరిగిన గొడవకు డివిజన్ అధ్యక్షులు కొమ్ముల సందీప్ కు సంబంధం ఏంటన్న ప్రశ్నలు ఎదురు అవుతున్నాయి. అధికారం మాది కార్యక్రమం మాది నాయకులు మావాళ్ళు అయినా ఇబ్బందులు ఎలా అని వాపోతున్నారు. గత పదేళ్లుగా టీఆరెస్ లో ఎన్నో కష్టాలు వత్తిళ్లకు నిలబడి ఈ రోజు స్వంత పార్టీ అధికారంలోకి వచ్చాక ఓడిపోవడం అ కుటుంబం జీర్ణించుకోలేక పోతున్నారు. గొడవ ఎవరు ఎవరితో చేశారు ఎవరు ఎవరిని కొట్టారు అసలు సందీప్ ను పోలీసులు స్టేషన్ కు తరలించి కాళ్ళు చేతులు విరిగేలా ఎందుకు కొట్టారో భాదిత కుటుంబానికి ఇప్పటికీ అర్ధం కానీ పరిస్థితి.

### ధర్యాప్తుతో మచ్చ తొలిగేనా

అకారణంగా పోలీసులు స్టేషన్ కు తరలించి సందీప్ ను చితక భాదిన విషయం భాధితుడు పోలీస్ కమీషనర్ ను కలిసి పిర్యాదు చేసిన విషయం విధితమే. కానీ ఇప్పటికీ పోలీస్ బాస్ కి పిర్యాదు చేసి వారం గడుస్తున్నా తమకు న్యాయం జరుగుతందా అనే అవ నమ్మకంలో భాదిత కుటుంబం ఉన్నట్టు తెలుస్తుంది. కొట్టినోళ్లు తెలుసు కొట్టించినోళ్లు తెలుసు అయినా ధర్యాప్తుకు వారం పట్టడంపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కొండా మా అండ అని జెండా మోసిన కుటుంబానికి ప్రస్తుతం ఎవరు అండగా ఉంటారో వేచి చూడాల్సిందే.



## మహాత్మ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి అక్టోబర్2 సూర్య : మాహత్మాగాంధీ 155వ జయంతి సందర్భంగా బుధవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన గాంధీ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టరేట్ సంధ్యారాణి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం హన్మకొండ పబ్లిక్ గార్డెన్స్ లో జరిగిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వారిలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్, హన్మకొండ కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా, పి. ప్రావీణ్య, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే,అదనపు కలెక్టరేట్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఉపాధి హామీ గ్రామసభలు

### ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

### మల్టీ పర్పస్ వర్కర్లకు ఘన సన్మానం

చెన్నారావుపేట అక్టోబర్ 2 (సూర్య మేజర్ న్యూస్): గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం మండలంలోని 30 గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద గాంధీ చిత్రపటాలకు గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా మల్టీ పర్పస్ వర్కర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. తదనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా రానున్న వేసవిలో చేపట్టనున్న పనులపై గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏప పనులను చేపట్టాలని ప్రణాళికలను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో



పంచాయతీ కార్యదర్శులు చేరాలు, నిట్టు, రాజు, రాజ్ కుమార్, వికాస్, శ్యాం ప్రసాద్, స్వరాజ్యం, జ్యోతి, ఉష, మహేష్, వీరన్న, శ్యామ్, మమత, నరసింహ రాములు, రంజిత్, అవినాష్, శ్రీనాథ్, ఫీల్ అసిస్టెంట్లు మల్టీపర్పస్ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు



హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 02, మేజర్ న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిపాలన విభాగం భవనం ఆవరణ లో ఏర్పాటు చేసిన కార్యక్రమములో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిధిగా పాల్గొని జాతిపిత చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహాత్మాగాంధీకి నివాళులు అర్పించివారిలో డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్స్ స్పెక్టర్లు , ఆర్. ఐ లు, ఆర్. ఎస్. ఐ లు పరిపాలన విభాగం అధికారులు, సిబ్బందితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పలువురు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



పర్వతగిరి (అక్టోబర్ 2) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రం లో ఇటివల జంగ వీరమల్లు మరియు వడ్లకొండ గ్రామానికి చెందిన అలగునూరి సమ్మయ్య ఈల్లందుల అంకుస్ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి మాజీ గ్రామీణ అభివృద్ధి పంచాయితిరాజ్ మంచినీటి సరఫరా శాఖ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు చింతపట్ల సోమేశ్వర్ రావు గోనె సంపత్ మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు చిదురాల వేణుగోపాల్ వడ్లకొండ మాజీ సర్పంచ్ అమడగాని రాజు ఉప సర్పంచ్ ఉప్పలయ్య సంపత్ రావు సదానందం తదితరులు పాల్గొన్నారు



# కార్యకర్తలే నా బలం బలగం





## గాంధీజీ విగ్రహ ఆవిష్కరణ సభలో మంత్రి శ్రీధర్ బాబు

కాటారం ,అక్టోబర్ 02 , మేజర్ సూర్య న్యూస్: తన రాజకీయ జీవితంలో కార్యకర్తలు తన బలగం, బలమని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. బుధవారం కాటారం మండల కేంద్రంలోని గార పెల్లిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం రావడానికి గాంధీ ఎంతగానో కృషి చేశారని, అహింస మార్గంలో నడుస్తూ బ్రిటిష్ సామ్రాజ్యంపై అనేక పోరాటాలు చేసి స్వతంత్ర పోరాటంలో తన వంతుగా బాధ్యత వహించి స్వతంత్రాన్ని సాధించాడని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మంథని నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, గత తొమ్మిది సంవత్సరాల కాలంలో మంథని ప్రాంతంలో హత్య రాజకీయాలు అనేకంగా జరిగాయని శ్రీధర్ బాబు ఆరోపించారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, కార్యకర్తలు, ప్రజలే తన బలమని ఈ సందర్భంగా తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు జిల్లా అధికారులతో ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ ప్రాంతానికి చెందిన వందమంది మహిళలకు రాష్ట్ర రాజధాని హైదరాబాదులో పది రోజులపాటు తన సొంత ఖర్చులతో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో ఒక ఇండస్ట్రీ ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు దీంతో మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందుతారని, నాలుగు కోట్ల రూపాయలతో



అన్ని హంగులతో, నూతన టెక్నాలజీని ఉపయోగించి ఐటిఐ భవన నిర్మాణానాన్ని పూర్తి చేయనున్నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె, కాటారం సబ్ కలెక్టర్ మయాన్ సింగ్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డిపిఓ నారాయణ, ట్రేడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, కాటారం డీఎస్పి రామ్మోహన్ రెడ్డి,కాటారం తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీ ఓ వీరస్వామి, సబ్ డివిజన్ ఎస్ఐలు పాల్గొన్నారు

# జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం

### లక్ష్మీపురం గ్రామంలో గాంధీజీ జయంతి వేడుకలు

### పాల్గొన్న పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే మల్లేశం గౌడ్



పరకాల రూరల్ అక్టోబర్ 2 మేజర్ న్యూస్:పరకాల మండలం లక్ష్మీ పురం గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం పరకాల మండల అధ్యక్షులు పుట్ట ఓంకార్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ము ఖ్యఅతిథిగా పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆముదా లపెల్లి మల్లేశం గౌడ్ హాజరై గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతు ప్రపంచానికి అహింస, సత్యాగ్రహాన్ని ప్రభోదించి, శాంతిమంత్రమే హక్కుల సాధనకు పోరాటమార్గమని నిరూపించి, చేతిలోని భగవద్గీత ఈ దేశానికి ఊతమని ఉదహరించి, స్వతంత్ర భారతం కోసం ఆంగ్లేయులను ఎదురించి, భరతమాత సంకెళ్లు తెంచిన మన జాతిపిత మహాత్మా గాంధి అని మల్లేశం గౌడ్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు. ఎర్రబోయినతిరుపతి పల్లెబోయిన రమేష్ దండ్రి శంకర్ గాలి స్వామి పల్లె బోయిన భాస్కర్ .పల్లెబోయిన నరసయ్య. పిన్నింటి నారాయణరావు .పల్లెబోయిన ఐలయ్య పల్లెబోయిన బొందయ్య.వైనాల రాములు. గంగ బోయినరవీందర్ ఆముదాలపెల్లి శ్రీనివాస్ పల్లెర్ల రవితేజ . బొలిపెల్లి ప్రభాకర్.బొల్లిపల్లి మల్లయ్య మంగళపల్లి సాంబయ్య చెల్పూరి భాస్కర్ .రాజయ్య.దొడ్డిపల్లి భాస్కర్. మంగళపల్లి మహేష్ . చిలువేరు తిరుపతి.చిలివేరు కుమార్.పుట్ట ఉప్పలమ్మ. మంగళపల్లి కమల .పట్టెం సరోజన. మంగళపల్లి లచ్చమ్మ .మంగళపల్లి రాధ.చిలివేరి రాధ.మంగళపల్లి కొమరమ్మ.మరియు గ్రామస్తులు పాల్గొన్నారు..

## ఒకే రాష్ట్రం- ఒకే కార్డు

# తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు



### జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి

వరంగల్ ప్రతినిధి అక్టోబర్2 సూర్య : ఒకే రాష్ట్రం- ఒకే కార్డు అనే నినాదాన్ని ముందుకు తీసుకు వెళ్ళుటకు తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించుటకు మార్గద ర్శకాలను జారీ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా లో అక్టోబర్ 3 నుండి7 వరకు 'ఫ్యామిలీ డిజిటల్ కార్డుల పైలెట్ ప్రాజెక్టు'ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్‌హాలు లో బుధవారం రోజున సంబంధిత శాఖల అధికారులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది . ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి పాల్గొని ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు మార్గదర్శకాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్మాట్లాడుతూ జిల్లా లోని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు ,ఎంపీఓలు,తహసీల్దార్లు,అంగన్ వాడిలు, ఆశ కార్యకర్తలు,పంచాయితీ సెక్రటరీల పాత్ర చాల కీలకం అని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలు

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్2,మేజర్ న్యూస్(సూర్య): మహాత్మాగాంధీ జయంతి సందర్భంగాబుధవారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని గాంధీజీ విగ్రహనికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాలుళర్పించారు.ఈ సందర్భంగా శిరీష్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కొరకు ఆనాడు అహింస వాదంతో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీజీ అని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న,జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య,జిల్లా నాయకులు అంబటి కిషన్ రాజు,గట్టు రమేష్, సింగపురం వెంకటయ్య,గట్టు కోటేశ్వర్, నక్క పాపయ్య,చింత జాకోబ్,తదితరులు పాల్గొన్నారు.



# సింబ్బంది సేవలు మరువలేనివి



## పరిసరాల శుభ్రత కేవలం కార్మికులతోనే సాధ్యం

## గాంధీ జయంతి సందర్భంగా చీరలు బట్టలు పంపిణి

## సైనిక పాఠశాల ప్రిన్సిపాల్ జి. సురేందర్




ఖానాపూరం అక్టోబర్ 02,సూర్య మేజర్ న్యూస్ : అశోక్ నగర్ సైనిక పాఠశాలలో ప్రిన్సిపాల్ గట్ల సురేందర్ నాలుగవ తరగతి సిబ్బంది కి వ్యక్తిగతంగా చీరలు మరియు డ్రెస్ మెటీరియల్ ఇవ్వడం జరిగింది. వారి సేవలు సాధారణంగా గుర్తించబడవు. కానీ వారి సేవలు లేకుండా మా కళాశాల ఒక్క రోజు కూడా మనుగడ సాధించలేదు. ఇంత పెద్ద పరిసరాలను శుభ్రం చేయడంలో మరియు మరుగుదొడ్లు మూత్ర శాలలును చేతులు పెట్టి శుభ్రం చేయడంలో వారి అంకితభావం మాటలకు అందనిది. ఇక మా వంటమనుషులు సింబ్బంది ఇడ్లీ,బోండా లాంటి రోజుల్లో ఉదయం 3 గంటలకు నుంచి పని మొదలు పెట్టడం జరుగుతుంది. చపాతీ రోజు రాత్రి 10 నుండి ఉదయం రెండు మూడు గంటల వరకు కూడా చేయాల్సి వస్తుంది. పండుగల రోజు మరియు ఆదివారం రోజు మనందరికీ విశ్రాంతి. కానీ వారికి ప్రత్యేక (స్పెషల్ )పేరుతో మరింత పని భారం పెరుగుతుంది. కావున గత పది సంవత్సరాల నుండి నేను పనిచేసిన ప్రతిచోట దసరా సందర్భంగా వారిని సముచితంగా గౌరవిస్తాను. ప్రతిచోట వారు వారికి అందిన ఆ గౌరవాన్ని చూసి పొంగిపోయి ఆనందభాష్పాలు రాలుస్తారు.బుధవారం కూడా మా సైనిక్ స్కూల్లో అదే జరిగింది. కళాశాల అంటే ఒక ప్రిన్సిపాల్ మాత్రమే నిర్వహించలేడని అది ఒక టీం వర్క్ తోనే సాధ్యమవుతుందని నేను బలంగా విశ్వసిస్తానని ప్రకటన ద్వారాతెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో సైనిక పాఠశాల ప్రిన్సిపాల్ గట్ల సురేందర్,మరియు వారి పాఠశాల ఉపాధ్యాయులు బృందాం వివిధ రకాల నాలుగవ తరగతి సింబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ జయంతి వేడుక

### వైద్యాధికారి- డా.అరుణ్ కుమార్



ఖానాపూరం అక్టోబర్ 02,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపురం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు జరుపుకోవడం జరిగింది .ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య ఫార్మసిస్ట్ శ్రీనివాసచారి హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ ఏఎన్ఎంలు విజయ రాణి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చల్లా యువసేన ద్వితీయ వార్షికోత్సవం



గీసుగొండ అక్టోబర్2ఏజర్ న్యూస్ (సూర్య): పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అభిమానులు చల్లా యువసేన వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం స్థాపించి ద్వితీయ సంవత్సరం పూర్తయిన సందర్భంగా అధ్యక్షులు మంద రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆజార్ మున్నా, సంయుక్త కార్యదర్శి ఐలోని అభిషేక్, కార్యవర్గ సభ్యులు కోల అనిల్,చిన్న పెల్లి మహేష్, చిన్న పెల్లి రాజశేఖర్,చిన్న పెల్లి ప్రశాంత్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పూల పండుగ.. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ



వెంకటాపురం నూగూరు సూర్య మేజర్ న్యూస్ : బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక. ఇది ప్రకృతితో మమేకమైన పండుగ. చిన్నాపెద్దా అనే తేడా లేకుండా జానపద పాటలతో ఆడుతూ పాడుతు చేసుకునే గొప్ప పండు. తెలంగాణలోని ప్రతి గ్రామం రంగురంగుల పూలతో సుందరంగా మారుతోంది. నేటి నుంచి తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు మొదలయ్యాయి. రాష్ట్ర పండుగ అయిన 'బతుకమ్మ' ఉత్సవాలు జరుపుకునేందుకు తెలంగాణ ఆడపడుచులు సిద్దమయ్యారు. తెలంగాణలోని పల్లెల్లో బతుకమ్మ సంబరాలను అంబరాన్ని అంటేలా నిర్వహిస్తారు. పెళ్లైన ఆడవాళ్లు పుట్టింటికి వచ్చి బతుకమ్మను పేరుస్తారు. బతుకమ్మను పేర్చేందుకు మగవాళ్లు పొలాలకు పోయి తంగేడు, మందారం, బంతి, సీతజడలు, తామరపూలతో పాటు ఇంకా ఎన్నో రకాల పూలను తీసుకొస్తే.. వాటితో ఆడవాళ్లు బతుకమ్మను పేరుస్తారు. బతుకమ్మకు ఒక్కోరోజు ఒక్కో నైవేద్యం పెడతారు. తొమ్మిదిరోజులు సమర్పించే నైవేద్యాలలో మొక్కజొన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసలు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, బెల్లం, పాలతో చేసినవి సమర్పిస్తారు. బతుకమ్మను ఒక్కోరోజు ఒక్కో పేరుతో పిలుస్తారు. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ అంటారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ పండుగ ఏటా 'పెత్రమాస'కు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమవుతుంది. దీన్ని పెత్తర అమావాస్య అని ఎందుకు అలా పిలుస్తారో తెలుసా? సాధారణంగా పూలను చేయి లేదా కత్తెరతో కట్ చేస్తాం. కానీ, కొందరు నోటితో కూడా తుంచి బతుకమ్మను తయారు చేస్తారు. ఆ విధంగా మొదటిరోజు చేసే బతుకమ్మకు ఎంగిలిపూల బతుకమ్మ అని ప్రాచుర్యంలోకి వచ్చింది. తెలంగాణ రాష్ట్ర పండుగగా ప్రకటించడంతో పండుగకు పెద్దపీట వేసింది. వారి నుండి ఇది క్రమంగా రాష్ట్రం వెలుపల నుండి వచ్చే ప్రయాణికులలో ఆదరణ పొందుతోంది. సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళల చేతుల్లో రంగురంగుల పూలతో బతుకమ్మను పేరుస్తారు. ఇక రెండోరోజు అటుకుల బతుకమ్మ, మూడోరోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగోరోజు నాన బియ్యం బతుకమ్మ, ఐదోరోజు అట్ల బియ్యం బతుకమ్మ, ఆరో రోజున అలిగిన బతుకమ్మ, ఏడో రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదోరోజు బతుకమ్మ అని పిలుచుకుంటారు.



## ఘనంగా మాత్మ గాంధీ జయంతి వేడుకలు

చిట్యాల, అక్టోబర్ 2 మేజర్ న్యూస్: మండల కేంద్రంలో కాంగ్రెస్, బిజెపి పార్టీ లు, జూకల్ లో మాజీ సర్పంచ్ పుట్టపాక మహేందర్, నవాబుపేటలో వేరు వేరుగా బుధవారం జాతి పిత మహాత్మా గాంధీ 155వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ లు వేర్వేరుగా చిత్ర పటానికి, మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశాన్ని దాస్య సుంకలాలను తెంపి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి అహింసా పద్ధతిలో అనేక పోరాటాలు చేసి మన దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, దొడ్డి కిష్టయ్య, గడ్డం కొమరయ్య, అల్లకొండ కుమార్, మెరుగు లక్ష్మి, రాజ్ మహమ్మద్, పుల్లురి సతీష్, గోపగాని శివకృష్ణ శృంగారపు రంగాచారి కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, బిజెపి నాయకులు చెక్క నర్సయ్య, రాఘవరెడ్డి, గోపగాని రాజు, మాదారపు రాజు, అశోక్, కేంసారపు ప్రభాకర్, పొల్లాల ప్రవీణ్ దితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



చెన్నారావుపేట అక్టోబర్ 2 (సూర్య మేజర్ న్యూస్): బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ గఫార్, మండల పార్టీ ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, మండల యూత్ అధ్యక్షులు మూడు రమేష్, మండల నాయకులు ఎడ్ల మల్లయ్య, నర్మెట్ట సాంబయ్య, సాధు నర్సింగరావు, గుగులోతు రాజేందర్, ముత్యం సాంబయ్య, ఉప్పునూతల రాజు, సోషల్ మీడియా మండల ఇన్చార్జి సుమన్ రాథోడ్, రాజశేఖర్, లక్ష్మణ్, రమేష్, సాయి, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మా... దీవించమ్మా....!

### నేటి నుండి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

### ముస్తాబైన అమ్మవారి ఆలయాలు

### ప్రత్యేక పూజలకు భక్తజనం ఏర్పాట్లు

చెన్నారావుపేట అక్టోబర్ 2 (సూర్య మేజర్ న్యూస్): సకల జగత్తుకు



మూలం... త్రిమూర్తులకు శక్తి ప్రదాత అయిన దుర్గాదేవి నవరాత్రోత్సవాలు నేడు గురువారం నుండి ప్రారంభం కానున్నాయి. తొమ్మిది రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాలకు జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు చేశారు. మహాలయ అమావాస్య మరుసటి రోజు నుంచి విజయదశమి వరకు 9 రోజులు తొమ్మిది రూపాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. దసరా మరునాడు శోభాయాత్ర నిర్వహించి దుర్గాదేవి అమ్మవారి విగ్రహాలను జలాశయాల్లో నిమజ్జనం చేస్తారు. దుర్గామాతను పూజిస్తే సకలం ఫలప్రదం అవుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**దుర్గామాత అవతారం...** పూర్వం దుర్గుడు అనే అసురుడు (రాక్షసుడు) దేవతలను హింసించేవాడు. అసురుడుని అంతం చేసేందుకు దేవతలందరికీ శక్తి సరిపోలేదు. అందరూ కలిసి సర్వరూపాలకు అధిపతిగా శ్రీదేవి-దుర్గాదేవిని సృష్టించారు. శివుడి నుంచి శిరస్సు, విష్ణువు భుజాలు, బ్రహ్మ చరణాలు, ఇంద్రుని నడుము, వరుణుడి తొడలు, కుబేరుడి నాసిక, చంద్రుడి శిరోజాలు, పృధ్వి పిరుదులు, యముడి కేశాలతో దుర్గామాత అవతరించి ఆ రాక్షసుడిని వధించింది.

**బాల త్రిపుర సుందరి...** భారతి, భాగ్యవి, భవాని అంశతో ఉద్భవించిన బాల



త్రిపుర సుందరిని ఆదిశక్తిగా పిలుచుకుంటారు. సకల చరాచర సృష్టి, స్థితి, లయలను పర్యవేక్షిస్తుంది. లక్ష్మీ, పార్వతి, సరస్వతి ముగ్గురి అంశాలను కలిగి ఉన్నదే బాల త్రిపుర సుందరి. ఈ అమ్మవారిని పూజిస్తే అంతా మంచి జరుగుతుందని ప్రతి ఒక్కరి నమ్మకం.

**అన్నపూర్ణాదేవి...** అన్నపూర్ణాదేవి కాశీలో కొలువై ఉంటుంది. తన శక్తితో ఆ ప్రాంతంలోని వారందరికీ కడుపుకు తిండి కొరత లేకుండా చూస్తుందనేది అక్కడి వారి నమ్మకం. జీవకోటికి అవసరమైన ఆహారాన్ని ఆ అమ్మవారే అందిస్తుందని విశ్వాసం. అన్నపూర్ణ రూపంలో అమ్మవారిని కొలిస్తే పంటలు సమృద్ధిగా పండుతాయని మరో నమ్మకం.

**గాయత్రి దేవి...** గాయత్రి మంత్రంలో 24 మంది దేవతల బీజాక్షరాలుగా బీజాక్షరాలుగా ఉన్నాయి. ఈ బీజాక్షరాల పటనం ద్వారా మనిషికి తేజో సంపన్నమైన వ్యక్తిగా సంఘంలో గుర్తించబడతారు. సమస్త వేద పారాయనిగా గాయత్రి మాతకు మంచి పేరుంది. ఈ మంత్రం పఠిస్తే తిరుగు ఉండదంటారు. అంతేకాక సకల సౌఖ్యాలు కలుగుతాయనేది ప్రతి ఒక్కరి విశ్వాసం.

లక్ష్మీదేవి...పాల సముద్ర రాజ పుత్రికగా పద్మం నుంచి జన్మించిన తల్లిగా సర్వలోకాలకు బ్రహ్మాది దేవతలకు ఆరాధ్య రూపంగా లక్ష్మీదేవి కొలువబడుతుంది. ప్రతి ఒక్కరి జీవితం లక్ష్మీ కటాక్షం పైనే ఆధారపడి ఉంటుందనేది నిజం. ధనం లేకపోతే బతుకు ఎంత దుర్భరమో చెప్పక్కర్లేదు. అందుకే అందరూ లక్ష్మీదేవిని పూజిస్తారు.

సరస్వతి దేవి...సరస్వతి నమస్తుభ్యం... వరదే కామరూపిణి అని చదువుతాం. విద్యకు మూలం సరస్వతి దేవి. అమ్మవారి ఆశీస్సులు లేనిదే ఎవ్వరూ జ్ఞానులు కాలేరు. సకల విద్య పారాయినిగా ఆమె వెలుగొందింది. బాసరలోని సరస్వతి దేవి ఆలయం అందుకే భక్తులచే కొలువబడుతుంది. విద్యా సంపద కలగాలని నవరాత్రుల సందర్భంగా సరస్వతీ దేవిని కొలుస్తారు.

లలితా మాత...బండా సురుని సంహరించిన శక్తిగా శ్రీ లలితా దేవి అమ్మవారిని కొలుస్తారు. బండ అంటే మొద్దు బారిన తనం. ఈ దేవిని పూజిస్తే మనిషిలో మొద్దు బారుడుతనం (సోమరితనం) పోతుందని నమ్మకం. అంతేకాక ఆత్మజ్ఞానం పెరుగుతుంది. మనిషిలో మొద్దు



బారుడుతనం పోవడానికి శ్రీ లలితా దేవిని భక్తులు ఎంతగానో పూజిస్తారు.

మహిషాసుర మర్దిని...శంభని శుభసంహారిణి, మధు కైట బనాషిని, బండా సురనాసిని.. ఆ పేర్లు రాక్షసత్వానికి చెందినవి. నిజానికి ఈ పేర్లతో రాక్షసులు ఎవరు లేరు. కానీ ఈ పేర్ల గుణాలు మాత్రం కొందరు మనుషుల్లో మాత్రం ఉంటాయి. వాటినే తామస రాజో గుణాలని అంటారు. వీటిని జయించడానికి మహిషాసుర మర్దినిని ఎక్కువగా పూజిస్తారు.

రాజరాజేశ్వరి...ప్రాణకోటి రక్షణకు రాజరాజేశ్వరిగా అమ్మవారు ఉద్భవించారు. ఈ రూపంలో అమ్మవారిని కొలిస్తే ఎన్ని రకాల సకల సౌఖ్యాలతో పాటు ధన ప్రాప్తి ఎక్కువగా కలుగుతుందనేది నమ్మకం.

## తొమ్మిది రోజులు... నైవేద్యాలు

**తొలి రోజు:** పొంగలి లేదా పులగం

**రెండవ రోజు:** చిత్రన్నం, పులిహోర

**మూడో రోజు:** కొబ్బరి పాయసం, కొబ్బరి అన్నం

**నాలుగో రోజు:** చిల్లులేని గారెలు, మినప సున్నుండలు

**ఐదో రోజు:** దద్దోజనం, పెరుగు గారెలు

**ఆరో రోజు:** కేసరి బాతు, పెసరపప్పు పునుగులు

**ఏడవ రోజు:** శాకాన్నం, కూరగాయల పులుసు అన్నం

**ఎనిమిదో రోజు:** చక్కెర పొంగలి లేదా బెల్లం పాయసం

**తొమ్మిదో రోజు:** క్షీరాన్నం, పాల హల్వా

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్



చెన్నారావుపేట అక్టోబర్ 2 (సూర్య మేజర్ న్యూస్): మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలను చెన్నారావు పేట మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ కాంగ్రెస్ మండల నాయకులతో కలిసి జాతిపిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దన రమేష్, తప్పెట రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, మాజీ ఎంపీటీసీ రమ బాయి మైబు సింగ్ రాథోడ్, బొంత శ్రీను, జోరు వీరయ్య, మల్లారెడ్డి, కూస సుదర్శన్, చెవ్వ వెంకన్న, బక్కన్న, చంద్రమౌళి, ఈర్య నాయక్, స్వామి నాయక్, భద్రు నాయక్, సింక్య నాయక్, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లక్క రాజు, వీరు, రమేష్, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ జ్వరంతో విద్యార్థిని మృతి

### గ్రామీణ వైద్య కేంద్రాలలో వ్యాధి నిర్ధారణ

### పరీక్ష సౌకర్యాలు కల్పించాలి

### కలామ్స్ ఫౌండేషన్ బాధ్యుల డిమాండ్



చెన్నారావుపేట అక్టోబర్ 2 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సంగెం దేవేందర్-రమ దంపతుల కూతురు కళ్యాణి (20) గత వారం రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతుంది. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హన్మకొండలోని అజర ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. డెంగ్యూ జ్వరంగా నిర్ధారణ కావడంతోపాటు రక్త కణాలు తగ్గడంతో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కూతురు మృతి చెందడంతో తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. మృతురాలు కళ్యాణి హైదరాబాద్ లో పీజీ మొదటి సంవత్సరం చదువుతుంది. గ్రామస్థాయిలో ప్రాథమిక వైద్య కేంద్రాలు ఉన్నప్పటికి సరైన వ్యాధి నిర్ధారణ పరీక్ష పరికరాలు లేనందున గ్రామస్థాయిలో చిన్న వయసులోనే ఇలాంటి మరణాలు సంభవిస్తున్నాయని ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రాలలో వ్యాధినిర్ధారణ పరీక్ష పరికరాలను ఉన్నత స్థాయి వైద్య అధికారులను నియమిస్తే భవిష్యత్తులో ఇలాంటి మరణాలను అరికట్టే అవకాశం ఉంటుందని గ్రామస్థులు, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు మహమ్మద్ భాషుమియా, కార్యదర్శి పరికి మధుకర్, బాధ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన గ్రామ ఉద్యోగ, వ్యాపార వేత్తలు

చెన్నారావుపేట అక్టోబర్ 2 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సంగెం దేవేందర్ - రమ దంపతుల కూతురు కల్యాణి (20) అనే పీజీ విద్యార్థిని డెంగ్యూ జ్వరంతో బుధవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఉప్పరపల్లి ఉద్యోగ, వ్యాపార వేత్తల సమూహ ప్రతినిది పులి దేవేందర్ ముదిరాజ్, గ్రామ పెద్దలు పెరుమాండ్ల లక్ష్మారెడ్డి, వట్టె రాంరెడ్డి, పరికి మధుకర్, భాషామియ, ఉమా రెడ్డి , ఈర్ల రమేష్, కర్ణాకర్, పోస్ట్ సాంబరెడ్డి, మాడుగుల కుమారస్వామి, వట్టె శ్రీను, వట్టె రవి కిరణ్, రాజనాల రాజు రెడ్డి, మెరుగు కుమార్ స్వామిలు మృతదేహంపై పూలమాలవేసి అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## మహాత్మాగాంధీ జయంతి వేడుక

### తాసిల్దార్ లక్ష్మి రాజయ్య



వెంకటాపురం నూగూరు అక్టోబర్ 2,సూర్య మేజర్ న్యూస్: వెంకటాపురం మండల కేంద్రంలో బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగాజరుపుకోవడం జరిగింది . తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య ఆధ్వర్యంలో జాతిపిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారుఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మహేందర్ ఎం ఆర్ ఐ మల్లయ్య సాయి తదితరులు పాల్గొన్నారు.

## కలామ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి వేడుకలు



చెన్నారావుపేట అక్టోబర్ 2 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కలామ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహనీయులు జాతిపిత మహాత్మ గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి. భాషమీయ, పరికి మధుకర్ లు మాట్లాడుతూ మన దేశానికి ఎంతో సేవ చేసినా మహనీయుల జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారిని ఆదర్శంగా తీసుకొని దేశ ప్రజలు, యువకులు వారి బాటలో నడవాలని మనిషి పుట్టుక చావు సహజమని బ్రతికున్నంత కాలం చేసే పనులే మనిషి మరణాంతరం గుర్తింపు తెస్తుందని అన్నారు. దేశం కోసం నిస్వార్ధంగా ప్రజలకు సేవనందించినటువంటి మహనీయులని వారు కొనియాడారు.అనంతరం వారి చిత్రపడాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కలామ్స్ ఫౌండేషన్ లీగల్ అడ్వైజర్ ఉడుగుల రాజు, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, పప్పు శ్రీపాల్ రెడ్డి, గుల్లపెల్లి స్వామి, సమ్మెట బిక్షపతి, నగేష్, కృష్ణ, కుక్కల రాజు, గుల్లపెల్లి వెంకన్న, గుల్లపెల్లి అజయ్, పులి రాజ్ కుమార్, కోయడి ప్రకాష్, అందె యాకరాజు, బూమ్ బత్తుల రాజు, దొమ్మటి సురేష్, కాసాని రాజ్ కుమార్, సమ్మెట శ్రీకాంత్, సమ్మెట రాజు, తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మా గాంధీ ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్పూర్తిగా తీసుకోవాలి: సద్దాం ఉస్సేన్



వేలేరు అక్టోబర్ 02 సూర్య న్యూస్ : జాతీపిత మహాత్మా గాంధీ ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్పూర్తిగా తీసుకోవాలని మాజి ఉప సర్పంచ్ అన్నారు. బుధవారం మహా త్మాగాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సద్దాం మాట్లాడుతూ శాంతి-అహింస-సత్యాగ్రహం- ఆయుధాలుగా , సత్ మర్గములో దేశానికి స్వాతంత్ర్య సముపార్జ చేసిన మహనీయుడు మహాత్మగాంధీ అని కొనియాడారు. వారు చూపిన మార్గములో పయణించి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేలేరు యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అక్కల ప్రశాంత్,ప్రధాన కార్యదర్శి జెట్టి అరవింద్, యువజన నాయకులు కూరపాటి శ్రీకాంత్,గుండు ప్రశాంత్, రాజేందర్,సాంబరాజు,చంటి,రవి, సలీమ్ మాలిక్,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

## గాంధీ జయంతి వేడుకలు

### రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ



ఏటూరునాగారం, అక్టోబర్02( మేజర్ న్యూస్ సూర్య ): ఏటూరునాగారం మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం పెద్దలు, సభ్యులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, సత్యం, అహింస, న్యాయం వంటి మహాత్మ గాంధీ యొక్క విలువలను స్మరించుకున్నారు.గాంధీ యొక్క అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడిచి, శాంతి, సమానత్వం,అహింస, ఐక్యత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం సామాజిక వైద్యశాల లోని ఇన్ పేషంట్ లకు,గర్భిణులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో వైద్యశాల డాక్టర్ రాకేష్, అధ్యక్షుడు బచ్చు సతీశ్ ప్రధాన కార్యదర్శి గంజి రమేష్ కోశాధికారి గుంత రమేష్ పెద్దలు గంజి స్వామి బచ్చు సత్యనారాయణ వెళగందుల మాధవ్ బోలుసాని గౌరీ శంకర్ సందీప్, శేఖర్,గుండా రాజు ,శివాలయం చైర్మన్ మడుగురి ప్రసాద్, మహిళా విభాగం అధ్యక్షురాలు బచ్చు స్వాతి తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద విద్యార్థికి బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహారావు పది వేల ఆర్దిక సహాయం



ఏటూరునాగారం, అక్టోబర్02( మేజర్ న్యూస్ సూర్య ): ఏటూరునాగారం మండలం బూటారాం గ్రామం కు చెందిన నిరుపేద అయిన ఆదివాసీ విద్యార్థి సాత్విక ఉన్నత చదువులకై ఫీజు కట్టడానికి ఇబంది పడుతున్న విషయం తెలుసుకున్న ములుగు జిల్లా బీఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు బుధవారం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసినారు. ములుగు జిల్లా లో పెద విద్యార్థులు సమస్య ఉంటే తన ద్రుష్టి కి తీసుకో రావాలని, పేదలకు బీఆర్ ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది అని అన్నారు. డబ్బులు లేక చదువు ను ఆపకూడదు అని అన్నారు. ఈ కార్యక్రమం లో ములుగు జిల్లా బీఆర్ ఎస్ నాయకులు కాకులమర్రి ప్రదీప్ బాబు, కాకులమర్రి భాస్కర్ రావ్, తాడూరి రఘు, తుమ్మ మల్లారెడ్డిబ్, బస పుల్లయ్య, మహమ్మద్ ఖాలీల్, చిప్ప నాగరాజు, కటుకూరి కిరణ్, మెరుగు వెంకటేశ్వర్లు, పార్వతల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి

### తహశీల్దార్ నల్లబెల్లి హేమ



చిట్యాల, అక్టోబర్ 2 మేజర్ న్యూస్: దేశ స్వాతంత్ర కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా గాంధీని ప్రజలందరూ ఆదర్శంగా తీసుకోవాలని స్థానిక తహశీల్దార్ నల్లబెల్లి హేమ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహశీల్ కార్యాలయంలో తహశీల్దార్ హేమ, పోలీస్ స్టేషన్ లో రెండవ ఎస్సై శాఖన్, వేరు వేరుగా జరిగిన కార్యక్రమంలో హాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ నల్లబెల్లి హేమ మాట్లాడుతూ ఆహింస సిద్ధాంతంతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అనేక రకాల పోరాటాలు చేస్తూ దేశ స్వాతంత్రం తెచ్చిన మహనీయుడని కొనియాడారు. మహత్మ గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని కోరారు. మహత్మ గాంధీని ప్రజలందరూ ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై సమ్మిరెడ్డి, ప్రొబేషనరీ ఎస్ఐ మహేష్, రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్ యాకయ్య, సురేందర్, మహిళా కానిస్టేబుల్ కోమల, మమత, చంద్రకళ, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్లు దేవేందర్ రెడ్డి, లక్ష్మీకాంత్, చెక్క శ్రీనివాస్, సరస్వతి, సమ్మయ్య, సతీష్, సిబ్బంది వెంకటేశ్వర్లు, భాస్కర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## గీసుగొండలో ఘనంగా గాంధీ జయంతి



గీసుగొండ అక్టోబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య): గాంధీజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ పాత్ర మరువ లేనిదని అధికార ప్రతినిధి చాడ కోమురా రెడ్డి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం గీసుగొండ మండల కేంద్రంలోనీ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పరకాల అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి,దౌడు భరత్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దౌడు ప్రవీణ్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి జావిద్ , మండల నాయకులు తాటికొండ నరేందర్, కందికొండ మొగిలి,కందికొండ మల్లేశం,బోడకుంట రాజు,వటుకుల ప్రశాంత్ ,బోడకుంట్ల కుమార్,మార్కా శ్రీనివాస్,బండారి నరేందర్,కంత్రి రవి,యూత్ అధ్యక్షుడు ఇనుముల అభిలాష్, పులిచేరి స్కైలాబ్,పులిచేరి స్వామి, ధోనికెల రాములు,జీవన్,రాజు, చంద్రమౌళి,సాయి, నితిన్, సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి

ఖానాపూరం అక్టోబర్ 02,సూర్య మేజర్ న్యూస్ : అశోక్ నగర్ గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జనార్ధన్ గ్రామ పెద్దల సమక్షంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే గ్రామ సభ కూడా నిర్వహించారు పొలం పట్టాలు ఉన్న ప్రతి ఒక్కరైతుకు 5 నుండి 15 లక్షల దాక బావి పూడికలు అలాగే సిమెంట్ కాంక్రిట్తో బావి ని ఓడలు తో సీసీ పోపిచుకోవచ్చని వినియెగించుకోవాలని అన్నారు.ఇది నవంబర్ 5 నుండి 20 లోపు సంబందించిన ఫిల్ అసిస్టెంట్ అరుణ లేదా టీఏ ప్రసాద్ కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అలాగే గ్రామ కార్యదర్శి వారి సింబ్బంది కి టవల్ తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీనివాస్, సారంగపని, గ్రామ ప్రజలు సింబ్బంది తదితరులు ఉన్నారు. అలాగే గ్రామ పెద్దలు కోదటి దేవేందర్ రావు వారి, రత్నసాగర్, సారయ్య,వెంకటేశ్వర్లు రాజు కలిసి జాతి పిత మహాత్మ గాంధి జయంతి పురస్కరించుకొని అశోక్ నగర్ గ్రామంలో జడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలతో



సత్కరించి దేశ స్వాత్రంత్రం కొరకు పోరాడిన మహనీయులకు గుర్తుతెచ్చుకుంటు వారి ఆత్మ శాంతి కొరకు పండ్లు పంచడం జరిగింది అని వారు తెలిపారు.

# సైబర్ మోసాలపై తస్మాత్ జాగ్రత్త !

**సోషల్ మీడియాలో పెట్టిన ఫోటోలు మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ చేస్తారు**

**సైబర్ క్రైం హెల్ప్ లైన్ నెంబర్ 1930కి కాల్ చేయాలి**

**యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**

**డీజేలు పెడితే జైలుకు పంపిస్తాం : గీసుగొండ సీఐ జి.బాబులాల్**

గీసుగొండ అక్టోబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య): పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరాలు సైతం అదేవిధంగా పెరిగిపోయాయని వాటిపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని గీసుగొండ సీఐ జి.బాబులాల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ ఆవరణలో స్వచ్చతా హి కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ స్మార్ట్ఫోన్ల వాడకం విపరీతంగా పెరిగిపోయిందన్నారు.దీంతో సైబర్ నేరగాళ్లు బ్యాంకు పేరిట తప్పుడు లింక్లు పంపి డబ్బులను మనకు తెలియకుండానే కాజేస్తారన్నారు.అంతేకాక సోషల్ మీడియాలో పెట్టే ఫోటోలను,వాట్స్ అప్ డీపీ ఫొటోస్, వీడియో కాల్స్ స్క్రీన్ షాట్ తీసి మార్ఫింగ్ చేసి కొంతమంది అకతాయిలు బ్లాక్మెయిలింగ్కు పాల్పడుతున్నారన్నారని, స్మార్ట్ ఫోన్ వాడే వారంతా



అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సైబర్ మోసానికి గురైనవారు వెంటనే 1930 కి కాల్ చేయాలని తెలిపారు.అలాగే యువత మద్యానికి, డ్రగ్స్ కి బానిసగా మారి విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు.తల్లిదండ్రులు వారి పిల్లలపట్ల అప్రమత్తంగా ఉంటూ గమనించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నారన్నారని,వాహనాలు నడిపే ప్రతిఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.గీసుగొండ పరిదిలో ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు 18 మంది రోడ్డు ప్రమాదంలో చనిపోయారని పేర్కొన్నారు.డీజే లతో చిన్నారులు, వృద్దులు అనారోగ్యానికి గురవుతున్నారని గ్రామాల్లో డీజే లు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## లింగగిరిలో మల్టీ పర్పస్ వర్కర్లకు సన్మానం

**ఘనంగా గాంధీ జయంతి వేడుకలు**

**నివాళులర్పించిన మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ**



చెన్నారావుపేట అక్టోబర్ 2 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని లింగగిరి గ్రామంలో గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లను చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, ఎంపీడీవో నల్ల శ్రీవాణి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ మంగీలాల్ లు ఘనంగా సన్మానించారు. బుధవారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా మల్టీపర్పస్ వర్కర్లు దాసరి రమేష్, పసునూరి సదయ్య, చిరంజీవి, మాదారపు స్వామిలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. అనంతరం గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ ఆయేషా పర్వీన్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, టైపిస్టు రజిత, పరకాల రాజన్న, దాతలు చీకటి రాజు, కుక్కల అశోక్, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంప్రసాద్, ఫీల్ అసిస్టెంట్ కరుణాకర్, అంగన్వాడీ టీచర్ పూలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జల్లిలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



చెన్నారావుపేట అక్టోబర్ 2 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని జల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బాదావత్ బాలు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంగపండ్ల చిన్నరాజు, బోడ కిషన్, ఇండ్ల సునీల్, జరుపుల ప్రవీణ్, మెండె విజేందర్, వల్లాజి మహేందర్, నూనె నాగరాజు, జక్క వెంకన్న, తండ రమేష్, మెండె స్వామి, భూక్య రవి, కేతిడి ఆదిరెడ్డి, జరుపుల శ్రీను, నాసం నవీన్, కుర్ర ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ

**నర్సంపేట ఏసీపీ -కిరణ్ కుమార్**

ఖానాపూరం అక్టోబర్ 02,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూరం పోలీస్ స్టేషన్ కు నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీ లో భాగంగా పోలీస్ స్టేషన్లో రికార్డులు పరిశీలించి పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశీలించారు. అలాగే గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం పోలీస్ సిబ్బంది పరేడ్ సిబ్బంది ఇన్స్పెక్షన్కిట్ పోలీస్ స్టేషన్ చెకింగ్,చేసారు స్టేషన్ రికార్డుల పరిశీలన చేసి స్టేషన్ సిబ్బంది కి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో దుగ్గొండి సర్కిల్ సీఐ ఎం.సాయి రమణ మరియు ఖానాపూరం ఎస్ఐ సీఎచ్ రఘుపతి వారి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాపయ్యపేటలో గాంధీ జయంతి వేడుకలు

**నివాళులర్పించిన సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు**



చెన్నారావుపేట అక్టోబర్ 2 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని పాపయ్యపేట గ్రామంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం గ్రామంలోని ప్రధాన కూడలిలో ఉన్న గాంధీ విగ్రహానికి చెన్నారావుపేట సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కత్తెరపల్లి రాజు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కంచ ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ మేడి వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు బండి రమేష్, కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు కన్నం సందీప్, విష్ణు, కన్నం మదార్, మేడి సాయికుమార్, హంస వినోద్, బిజెపి నాయకులు కందాల చంద్రమౌళి, మరాఠీ ఉప్పలయ్య, మామిడాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీలను నియంత్రించాలి

**ఎస్ఐ తాజోద్దీన్కు వినతిపత్రం అందజేసిన మండల కాంగ్రెస్ నాయకులు**

ఏటూరునాగారం, అక్టోబర్02( మేజర్ న్యూస్ సూర్య ): భద్రాచలం, మణుగూరు ప్రాంతాల నుండి వస్తున్న ఇసుక లారీలను వరంగల్,నర్సంపేట రహదారి వైపు తరలించాలి.ఇల్లందు, చర్ల నుండి వస్తున్న ఇసుక లారీలను భద్రాచలం వైపు నుండి వరంగల్, హన్మకొండ తరలించి ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలి.చత్తీస్ ఘడ్ రాష్టంకు వెళ్లే ఇసుక లారీల వల్ల ఇబ్బంది ఏర్పడుతుంది.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఇచ్చినటువంటి అనుమతితో నేటికీ కొనసాగుతున్న ఇసుక లారీల దుస్థితి.ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడవద్దని కోరిన మండల కాంగ్రెస్ నాయకులు.ఏటూరునాగారం, మంగపేట మండలాలలో ఎటువంటి ఇసుక క్వారీ లేదు. తెరాస శ్రేణులు సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు.అంటూ ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఎస్ ఐ తాజోద్దీన్ కు బుధవారం వినతిపత్రం అందజేసి, సంభాషిస్తూ. ఏటూరునాగారం, మంగపేట మండలాలలో ఎటువంటి ఇసుక క్వారీలు లేవు అయినప్పటికీ గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఇచ్చినటువంటి అనుమతితో నేటికీ కొనసాగుతున్న ఇసుక క్వారీలు మణుగూరు భద్రాచలం, వాజేడు వెంకటాపురం వైపు నడుస్తున్న ఇసుక క్వారీ లారీలు ఏటూరునాగారం వైపు నుండి వెళ్లవద్దని భద్రాచలం,మణుగూరు వైపు నుండి వస్తున్న లారీలను వరంగల్, నర్సంపేట వైపు తరలించాలని అదేవిధంగా ఇల్లందు,వాజెడ్, వెంకటాపురం వైపు నుండి వస్తున్న లారీలను కూడా నర్సంపేట,వరంగల్, హనుమకొండ వైపు నుండి తరలించి ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం, ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఇసుక లారీల ద్వారా అంబులెన్స్ మరియు వివిధ ప్రయాణికులకు ఇబ్బంది వాటిల్లుతుంది కావున ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా సోషల్ మీడియాలో మంత్రి సీతక్క పై అసత్య ప్రచారాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా పార్టీ కార్యదర్శి గుడ్ల దేవేందర్,మండల నాయకులు ఎండీ సలీం, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, బ్లాక్



కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్,బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు వసంత శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు ఎండి సులేమాన్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్,మండల కోఆర్డినేటర్ గీకూరు భాగ్య ,బంటు ఉదయ మణిబోతుల మంజుల,శివాలయం కమిటీ చైర్మన్ మాడుగురి ప్రసాద్,మండల నాయకులు ఉమ్మనేని రమేష్,పడిదాల హన్మంత్, నెగరికంటి ముతేష్,సర్దార్ ఫాషా,కొప్పుల శ్రీనివాస్,వెలగందుల మాధవ్, పొలాబోయిన గోపాల్,చౌలం వికాస్, చెన్నై రాంబాబు, గంపల శివ, పిఎసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, సింగిరెడ్డి శ్రీరాములు, ప్రశాంత్, కూరపాటి వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు.. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్





**మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 02, మేజర్ న్యూస్(సూర్య):**స్వరాజ్యం సాధించిన బాపూజీ.. కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేయడమే మన కర్తవ్యమని, సమాజ హితమే అభిమతంగా తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్ముడు నడిచిన మార్గం మనకు స్ఫూర్తి అని వ్యాఖ్యానించారు.సత్యం, అహింస ఆయుధాలుగా భారత దేశపు స్వేచ్ఛా స్వాతంత్ర్య సమరాన్ని ముందుండి నడిపిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వడ్డెబోయిన శ్రీనివాస్ ఘనంగా నివాళులర్పించారు. స్వరాజ్యం సాధించిన బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేయడమే మన కర్తవ్యం కావాలన్నారు. సమాజ హితమే అభిమతంగా తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్ముడు నడిచిన మార్గం మనకు స్ఫూర్తి అంటూ వడ్డెబోయిన శ్రీనివాస్ వ్యాఖ్యానించారు

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**తొర్రూరు అక్టోబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య)**తొర్రూరు ప్రభుత్వ బాలిక ల ప్రభుత్వ పాఠశాల లోవాసవి క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు గణం గా నిర్వ యించారు. వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ ప్రొద్దుటూరు గౌరీ శంకర్ కార్యక్రమం లో హాజరై గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.కార్యక్రమం లో తొర్రూరు వాసవి క్లబ్ అధ్యక్షులు బిజ్జల అనిల్ కుమార్ చౌదవరపు రాము రామ ఉపేందర్ మచ్చ సోమయ్య వాసవి క్లబ్ మహిళా అధ్యక్షురాలు దారం గాయత్రి మధు చిదిరాల రవి నిఖిల్ పాల్గొన్నారు.

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు...

**కేసముద్రం,అక్టోబర్ 2, మేజర్ న్యూస్ (సూర్య):** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేసముద్రం రైల్వే స్టేషన్ సమీపంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు మాట్లాడుతూ..ప్రతి వ్యక్తి మహాత్మా గాంధీ అడుగుజాడల్లో పయనించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రావుల మురళి,బండారు దయాకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిదురాల వసంతరావు,వోలం రమేష్,ఎండి అయూబ్ ఖాన్,యాదగిరి,వేముల శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలేపాక నాగరాజు,మాజీ ఎంపీటీసీ ధరావత్ బాలు నాయక్, భూక్య మల్సూర్, దామరకొండ



ప్రవీణ్ కుమార్, చిలువేరు సమ్మయ్య గౌడ్,బానోత్ బాలు,తరాల సుధాకర్, చెడుపల్లి ఎలేందర్, మహమ్మద్ తాజుద్దీన్, మహమ్మద్ రషీద్ ఖాన్,పోలేపల్లి వెంకటరెడ్డి, యాకూబ్, కనుకుల రాంబాబు,సారయ్య, సేవల్, బనిశెట్టి వెంకటేష్, పోకల శ్రీనివాస్, ఎండీ సమీర్, అరుణ్,బద్య, ఉప్పునూతల శ్రీను, మాడిచెట్టు మల్లయ్య, బాల,మాధ రమేష్, సుందర్ వెంకన్న, సముద్రాల మహేష్,పిల్లి రమేష్,బానోత్ వెంకన్న, ఆగె చిన్న వెంకన్న, కిరణ్, ఎండి నూరోద్దీన్, బాల్ మోహన్,నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ 155 జయంతి ఉత్సవాలు





**మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 02, మేజర్ న్యూస్(సూర్య):** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు పురస్కరించుకొని స్థానిక శ్రీనివాస్ థియేటర్ ఎదురుగా మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలదండ వేసి, నివాళులర్పించడం జరిగింది నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఘణపురపు అంజయ్య మాట్లాడుతూ 1865 గుజరాత్ రాష్ట్రంలో పోరుబంధర్ లో జన్మించిన మన జాతిపిత మహాత్మా గాంధీ అహింస, మార్గంగా ఎన్నో ఉద్యమాలు చేసి రెండు వందల సంవత్సరాలు మన భారతదేశాన్ని ఏలిన బ్రిటి సామ్రాజ్యాన్ని అహింస మార్గంలో తన్నిదరిమికొట్టినా గొప్ప నాయకులు, భారతదేశానికి వన్నె తెచ్చిన గొప్ప స్వతంత్ర సమర యోధుడు అందుకనే ప్రజలందరూ గాంధీ ని ఇవాళ జాతిపితగా బాపుగా స్మరించుకుంటూ భారతదేశం జాతిపితిగాలికించుకున్న నాయకుడు అటువంటి గాంధీ గారిని యువత స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత రాజకీయంలో అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోవాలని మాట్లాడం జరిగిందిఎంతో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలోడిసిసి అధికార ప్రతినిధిఅరెంధ్ర వెంకటేశ్వర్లు, టిపిసిసి ఓబీసీ పింద్రాల రాందాసు,మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏ బ్లాక్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, వినోద,టౌన్ ప్రధాన కార్యదర్శి బండారు చిరంజీవి ఐ ఎన్ టి యు సి టౌన్ అధ్యక్షుడు మందాటి శ్రీనివాస్,
టౌన్ వైస్ ప్రెసిడెంట్ బట్టు దేవ్ సింగ్ నాయకులు హరుణ్, జాకీర్, హలీం, సంతోష్, లక్ష్మయ్య, వీరేందర్, వీరభద్రమ్, గాంధి వీరన్న వార్డ్ నాయకులు రాము తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్

**కాజీపేట అక్టోబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య)**దపూలనే దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, ప్రత్యేక సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ ప్రజలందరి బతుకుల్లో వెలుగులు నింపుతూ, మరింతగా సుఖ సంతోషాలతో జీవించేలా దీవించాలని ప్రకృతిమాతను ప్రార్థిస్తూ... బతుకమ్మ పండుగ ప్రారంభం (ఎంగిలిపూల బతుకమ్మ) సందర్భంగా ఆడబిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహా నగరంలో అధికారులతో మాట్లాడి నవరాత్రి వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. రాత్రి పూట నిర్వహించే వేడుకలు కాబట్టి ఇప్పటికే ప్రధాన కూడలిలా ఆవరణలో, పార్క్ లలో ప్రత్యేకంగా వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.పండుగలకు వార్డులలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ప్రధాన కూడళ్లలో పూలకుండీలు, విద్యుత్ లైట్లు, డ్రెయినేజీలతో పాటు శానిటేషన్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. రోడ్లు, బతుకమ్మ ఘాట్ల వద్ద ఇబ్బందులు పడకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ేయడమే మన కర్తవ్యమని, సమాజ హితమే అభిమతంగా తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్ముడు నడిచిన మార్గం మనకు స్ఫూర్తి అని వ్యాఖ్యానించారు.సత్యం, అహింస ఆయుధాలుగా భారత



దేశపు స్వేచ్ఛా స్వాతంత్ర్య సమరాన్ని ముందుండి నడిపిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వడ్డెబోయిన శ్రీనివాస్ ఘనంగా నివాళు లర్పించారు. స్వరాజ్యం సాధించిన బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేయడమే మన కర్తవ్యం కావాలన్నారు. సమాజ హితమే అభిమతంగా తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్ముడు నడిచిన మార్గం మనకు స్ఫూర్తి అంటూ వడ్డెబోయిన శ్రీనివాస్ వ్యాఖ్యానించారు..

# బీజేపీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**తొర్రూరు బి జె పి పట్టణ అధ్యక్షులు పల్లె కుమార్**

**తొర్రూరు అక్టోబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య)** బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు గణం గా నిర్వహించడం జరిగింది.తొర్రూర్ పట్టణంలోని స్థానిక గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాలను తెంచడం కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారు అని తెలిపారు.అహింసా మార్గం లో లక్షలాది మంది దేశ భక్తులను పోగుచేసి బ్రిటిష్ వారిపై పోరాటం సాగించి అందరికీ ఆదర్శనీయుడయ్యాడని కొనియాడారు.మహాత్ముని స్ఫూర్తి తో ప్రధాని నరేంద్ర మోడీ స్వచ్ఛ భారత్ ను దేశ వ్యాప్తంగా నిర్వహించి ప్రజలకు పరిసరాలు, పరిశుభ్రత పాటించడం, బహిరంగ మలవిసర్జన నివారించేలా ఇంటింటికి మరుగుదొడ్ల నిర్మాణం చేసి అంటురోగాలు ప్రబలకుండా చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని రక్షించే విధంగా క్రృషి చేస్తున్నారు అని తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా నాయకులు కన్నెకంటి క్రిష్ణా రెడ్డి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పైండ్ల రాజేష్ జలగం రవి విష్ణు వర్ధన్ చారి ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజకుమార్ అర్బన్ ఉపాధ్యక్షులు నర్కుటి ఛలపతి రాజ్ గంధం రాజు ఓబీసీ మోర్చా అర్బన్ అధ్యక్షుడు చెన్నోజు విజయ్ కుమార్ బీజేవైఎం అర్బన్ అధ్యక్షుడు శీలం శ్రీనాథ్ వివిధ బూత్ కమిటీ అధ్యక్షులు బి రాజ్ కుమార్ నాగేష్ శివగణేష్ వెంకట స్వామి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు సారు... మీ సేవలు గొప్పవి సారు...

**ఇనుగుర్తి, అక్టోబర్ 02, మేజర్ న్యూస్ (సూర్య):** మన సాధారణ నిజ జీవితంలో ఆహారం,ఇల్లు,వస్త్రం లేకుండా ఎలాగైతే ఉండలేమో ప్రస్తుత జీవన విధానానికి విద్యుత్ కూడా అంతే ముఖ్యంగా మారింది.సామాన్యంగా ఇళ్లలో ఒక ఐదు నిమిషాల విద్యుత్ అంతరాయం కలిగితే జనాలంతా... కరెంటు వాళ్ళకు ఏమైంది ఉన్నారా పోయారా అని చివాట్లు పెడుతుంటారు.అలాంటిది ఇనుగుర్తి మండల కేంద్రంలో ఇటీవలే అత్యధిక వర్షపాతం నమోదై చెరువులు,వాగులు,వంకలు ఉదృతంగా ప్రవహించడంతో భారీ వరద ప్రవాహానికి గురై విద్యుత్ స్తంభాలు నేలకొరిగి విద్యుత్ తీగలు తెగిపోయిన కూడ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా రాత్రి పగలు తేడా లేకుండా భారీ వర్షంలో నిర్విరామంగా శ్రమించి ఎప్పటికప్పుడు పడిపోయిన విద్యుత్ స్తంభాలను,తెగిపోయిన విద్యుత్ తీగలను సరిచేస్తూ విద్యుత్ అంతరాయం కలగకుండా గ్రామ ప్రజలందరికీ నిరంతరం విద్యుత్తును సరఫరా చేసి తమ కర్తవ్యాన్ని విధిగా నిర్వర్తించిన ఇనుగుర్తి లైన్మెన్ యశ్వంత్,జూనియర్ లైన్మెన్ అంబేద్కర్ మరియు సిబ్బంది దేవులపల్లి యాకయ్య,మాలోత్ రమేష్ లను గ్రామ ప్రజలు అభినందించారు.అనంతరం మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి,కేసముద్రం ఎంపీఓ హరి ప్రసాద్



బుధవారం జరిగిన గ్రామసభలో లైన్మెన్ యశ్వంత్ ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఆశయాలను, ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

## ఎంపీడీవో వీరస్వామి

**గూడూరు అక్టోబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య):**జాతీపిత మహాత్మాగాంధీ ఆశయాలను, ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీడీవో వీరస్వామి అన్నారు. బుధవారం మాహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఎంపీడీవో వీరస్వామి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస-సత్యాగ్రహం- ఆయుధాలుగా, సత్ మర్గములో దేశానికి స్వాతంత్ర్య సముపార్జ చేసిన మహానీయుడు మహాత్మగాంధీ అని కొనియాడారు. వారు చూపిన మార్గములో పయణించి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి భీమా నాయక్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# మృతరాలు కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన నూనా నావవత్ రమేష్

**గూడూరు అక్టోబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య ):** మండల కేంద్రంలోని శివాలయం వీధిలో నిరుపేద కుటుంబానికి చెందిన దానబోయిన సమ్మక్క అనారోగ్యంతో చనిపోగా అక్కడికి గూడూరు మాజీ ఎంపీపీ, సర్పంచ్ శ్రీ నూనావత్ రమేష్ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి మృతురాలు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూతక్షణ సహాయకంగా 75/కేజీల బియ్యం అందజేసి ఎల్లవేళలా ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇవ్వడం ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ఎండి యాకుబ్ పాషా, మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న, కోరే కుమారస్వామి,పెసర శివ రాములు తండా మాజీ సర్పంచ్ భూక్య సుగుణ లక్ష్మణ్ మాజీ వార్డు సభ్యులు హెచ్చు శివ, గోపగాని యాదగిరి, మాజీ టౌన్ ప్రెసిడెంట్ మండల మల్లేష్ నూకల శ్రీనివాస్ ,గొడుగు మునేష్, పెసరి ' నాగ స్వామి టౌన్ యువ నాయకులు భాష పోయిన శ్రీకాంత్ భాస్కర్ వాంకుడోత్ బాలు నాయక్ సురేష్ హరి నాయక్ ఉడుగుల మురళి కరుణాకర్ దానబోయిన ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు



## ఇనుగుర్తిలో ఘనంగా గాంధీ జయంతి ఉత్సవాలు

**పలు ప్రభుత్వ,వివిధ పార్టీ కార్యాలయాలలో గాంధీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.**



**ఇనుగుర్తి, అక్టోబర్ 02, మేజర్ న్యూస్ (సూర్య):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ,వివిధ పార్టీ కార్యాలయాల్లో మరియు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 155వ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్,వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,చిన్నాలకట్టయ్య,కొట్టం మహేందర్,తమ్ముడు పెళ్లి కుమార్,పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న,మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,బొబ్బిలి మహేందర్ రెడ్డి,పింగిలి శ్రీనివాస్,పప్పుల వెంకన్న,కూటి కంటి మధు,గండు నాగన్న,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మరియు పలు పార్టీల నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.ద

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుక



**గూడూరు అక్టోబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య )** జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా మాజీ ఎంపీపీ సర్పంచ్ ఎన్ రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి మండల కేంద్రములో గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాలతో నివాళి అర్పించి అక్కడి నుండి ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం డి యాకూబ్ పాషా పింగిలి శ్రీనివాస్ మహిపాల్.మండల నాయకులు కన్నబోయిన వెంకన్న హెచ్ శివ ఇనుముల శ్రీనివాస్ గుగులోత్ జనార్ధన్ వాకుడోత్ చందులాల్ కోబుల్ తండ మాజీ ఎంపీటీసీ బోడ కవిత భాస్కర్ హరి నాయక్ భూక్య దవాస్కర్ భద్ర సింగ్పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం



**అక్టోబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య):** మండలంలోని చంద్రుగూడేం నిరు పేద కుటుంబానికి చేందిన బందేల.శ్రీకాంత్ సతిమణి యమునా అనారోగ్యంతో చనిపోగా మాజీ ఎంపీపీ సర్పంచ్ నునావత్ రమేష్ అక్కడికి వేళ్ళి మృతురాలు పార్ధివ దేహానికి నివాళి అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తేలియ చేస్తూ వారికి దహన సంస్కారానికి ఆర్ధిక సహాయం అందించారు.

## ఆటో బైక్ ఢీకొన్న ఘటనలో చికిత్స పొందుతూ ఒకరి మృతి



ఇనుగుర్తి, అక్టోబర్ 02, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో గల సర్వం తండాకు చెందిన బానోత్ సైదులు(33) ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సర్వం తండాకు చెందిన బానోత్ సైదులు ఉపాధి కోసం ప్రతిరోజు బైక్ పై హనుమకొండకు వెళ్తుండేవాడు ఆదివారం హనుమకొండలో తను నడుపుతున్న బైక్ కు ఆటో ఎదురుగా వచ్చి ఢీ కొనడంతో ప్రమాదం జరిగింది. వెంటనే ఆసుపత్రికి తరలించగా అక్కడ రెండు రోజులు చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి భార్య మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి కుమారుడు కార్తీక్, కూతురు శృతి ఉన్నారు.

## మహాత్మా గాంధీ ఆశయాలను, ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలి- ఎంపీడీవో వీరస్వామి



గూడూరు అక్టోబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య): జాతీపిత మహాత్మాగాంధీ ఆశయాలను, ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీడీవో వీరస్వామి అన్నారు. బుధవారం మాహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఎంపీడీవో వీరస్వామి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస-సత్యాగ్రహం- ఆయుధాలుగా, సత్ మర్గములో దేశానికి స్వాతంత్ర్య సముపార్జ చేసిన మహనీయుడు మహాత్మగాంధీ అని కొనియాడారు. వారు చూపిన మార్గములో పయణించి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి భీమా నాయక్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

### కట్కూరి దంపతుల ఆధ్వర్యంలో తొలి రోజు బతుకమ్మ సంబరాలు....



పరకాల రూరల్ అక్టోబర్ 2 మేజర్ న్యూస్: తెలంగాణ సాంస్కృతిక ప్రతీకగా బతుకమ్మ పండుగ అని తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ పురస్కరించుకొని పరకాల మండలం నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగారం గ్రామ మాజీ సర్పంచ్ దంపతులు కట్కూరి స్రవంతి దేవేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో పాత గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఎంగిలిపూల బతుకమ్మ సంబరాల ఏర్పాట్లు చేయడం జరిగింది. గ్రామ మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చుకొని ఆడపడుచులు ముస్తాబయి ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. డీజే పాటలతో ఆడపడుచుల ఆటపాటలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కట్కూరి దంపతులు నాగారం గ్రామ ప్రజలకు మహిళా సోదరీ సోదరీమణులకు తొలి రజు ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.

# శంకర్ నాయక్ వాక్యాలకు కౌంటర్ ఇచ్చిన కూరెల్లి సతీష్

**-రాజకీయ పబ్బం గడపడానికే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారు.**

**-ఉద్యమాలు చేసి ఇనుగుర్తి మండలాన్ని సాధించుకున్నాము.**

**-త్వరలోనే అన్ని కార్యాలయాలతో కూడిన సమీకృత కార్యాలయం ఏర్పాటు.**

**-మీడియా సమావేశంలో మాట్లాడిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్.**



ఇనుగుర్తి, అక్టోబర్ 02, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ నూతనంగా ఏర్పడ్డ ఇనుగుర్తి మండలానికి కార్యాలయాల ఏర్పాటుపై ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు. ఆయన చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ బుధవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిన్నాల కట్టయ్య మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇనుగుర్తి మండలాన్ని ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీకి చెందుతుందని తానే మండలాన్ని కాలుకు బలపం కట్టుకోని మండలాన్ని సాధించానని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పతంలో నడవడం లేదని, ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయడం లేదంటూ మాజీ ఎమ్మెల్యే శంకర నాయక్ చేసిన వాఖ్యలను వ్యతిరేకించారు. అయ్యా ఇనుగుర్తి ఉద్యమం ఉధృతం కావడంతో మీ రాజకీయ జీవితం శూన్యం అయిపోతుందని భావించి మండల ఏర్పాటు అంశమును నాన బెట్టి ఉద్యమ కారుల ఉసురు పోసుకోని, అనేక కేసులు నమోదు చేయించి 9 సంవత్సరాలు ఉద్యమకారులను కోర్టు చుట్టూ తిప్పి, తప్పని పరిస్థితుల్లో మండలాన్ని ప్రకటించారు. ఇనుగుర్తి మండలం గురించి మాట్లాడితే మోకం చాటుకునే నాయకులు కూడా మండల కార్యాలయాల గురించి మాట్లాడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. మేచరాజుపల్లిని కలుపుకోని ఏదు ఎంపిటిసి స్థానాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందని కాని తిరిగి అదే బీఆర్ఎస్ నాయకులు మేచరాజుపల్లి గ్రామాన్ని మండలంలో కలవకుండా ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ పై కోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చేలా చేసి మొండి చేయి చూపించారు. మరి కొన్ని రోజుల్లో స్టే తిరస్కరిస్తారని, తిరస్కరించిన వెంటనే మండల పరిషత్ కార్యాలయంతో పాటు పోలీస్ స్టేషన్ కూడా ఏర్పాటు అవుతుందని అన్నారు. మండలంలో తహశీల్దార్, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ కార్యాలయాలు ఏర్పాటు అయ్యాయని అతి త్వరలో మిగిలిన కార్యాలయాల ఏర్పాటు అంశమును మురళి నాయక్ జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నాల కట్టయ్య, కొట్టం మహేందర్, తమ్మడపల్లి కుమార్, రాము, నాగెల్లి సుధీర్, మురళి, చరణ్, అజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడి కుల సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలి

**బోడ రమేష్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్**



మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 02, మేజర్ న్యూస్ (సూర్య): -మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక ఎమ్మార్వో సెంటర్ వద్ద బుధవారం లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు అనంతరం జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ అతిపెద్ద గిరిజన జిల్లా ఈ జిల్లాలో ఐదు ఎమ్మెల్యే నియోజకవర్గాలు, ఎంపీ నియోజకవర్గ కేంద్రమైన మహబూబాబాద్ జిల్లాలో అత్యధిక శాతంలో లంబాడి సామాజిక వర్గం ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో దాదాపుగా మెజారిటీ కలిగిన అన్ని కులాల సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వడం జరిగిందని కానీ రాష్ట్రంలో దాదాపుగా 50 లక్షల ఓట్లు కలిగి, దాదాపు 40 ఎమ్మెల్యే నియోజకవర్గాలలో గెలుపును నిర్ణయించే లంబాడి సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఉన్నారన్నారు. గత ఎన్నికలలో లంబాడి సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు కాంగ్రెస్ పార్టీ గెలుపుకై కృషి చేస్తే ఈరోజు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అన్నారు అయినా కూడా ఇప్పటివరకు లంబాడి కుల సామాజిక వర్గానికి ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి తన మంత్రివర్గంలో చోటు కల్పించలేదని రేవంత్ రెడ్డి తన మంత్రివర్గంలో మానుకోట జిల్లాలో గెలిచిన లంబాడి సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలలో ఒకరికి మంత్రి పదవి ఇచ్చి సముచిత స్థానం కల్పించి, లంబాడి సామాజిక వర్గానికి గౌరవించాలని కోరారు. గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో కావచ్చు, టిఆర్ఎస్ ప్రభుత్వంలో కావచ్చు మానుకోట జిల్లాలో ఉన్నటువంటి ఎస్టి నియోజకవర్గాలలో గెలిచిన ఒక లంబాడి సామాజిక వర్గానికి చెందిన వారికి మంత్రి పదవి ఇచ్చారు కనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మంత్రివర్గ విస్తరణ లో గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ జిల్లాలో గెలిచిన లంబాడి సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలలో ఒకరికి తప్పకుండా మంత్రి పదవి ఇచ్చి రాష్ట్రంలో ఉన్నటువంటి లంబాడి సామాజిక వర్గానికి గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్, జిల్లా కార్యదర్శి బాదావత్ బిక్షం నాయక్, జిల్లా యువజన అధ్యక్షుడు ధరావత్ రమేష్ నాయక్, టౌన్ అధ్యక్షుడు హతిరామ్ నాయక్, టౌన్ కార్యదర్శి రాంబాబు నాయక్, మండల కార్యదర్శి సునీల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# వాసవి క్లబ్ హెూం, వనిత ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 02, మేజర్ న్యూస్ (సూర్య): - మహబూబాబాద్ పట్టణంలోనివాసవి క్లబ్ హెూం, వాసవి క్లబ్ వనిత ఆధ్వర్యంలోబుధవారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మహాత్మా గాంధీజీకి 157 వ జయంతి సందర్భంగా డిస్టిక్ వి 101 ఏ వైస్ గవర్నర్ గ్రౌండ్ స్టార్ కేసీజీఎఫ్ వేంశెట్టి కిషోర్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మహాత్మా గాంధీజీకి పుష్పాంజలి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ హెూం అధ్యక్షులు సోమా రజిని కుమార్, కార్యదర్శి సోమ రాధాకృష్ణ, ట్రెజరర్ పుల్లకండం ప్రభాకర్, వంతాకుల అధ్యక్షురాలు వేంశెట్టి స్రవంతి, కార్యదర్శి అలేఖ్య, ట్రెజరర్ మంజుల మరియు క్లబ్ సభ్యులు ఇమ్మడి రవికుమార్, సోమా శ్రీనివాస్, ఇమ్మడి రామారావు, కనుమురుపతి శ్రీనివాస్, వనిత క్లబ్ సభ్యురాలు పాల్గొని కార్యక్రమంలో విజయవంతం చేశారు.

# లాల్ బహదూర్ శాస్త్రి అత్యంత నిజాయితీపరుడు

**మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 02, మేజర్ న్యూస్ (సూర్య):-** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో స్వతంత్ర్య సమరయోధులు భారత దేశ 2వ ప్రధాని భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి 120 జయంతిని నేతాజీ సేవాసమితి మానుకోట ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం దగ్గర శాస్త్రి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. నేతాజీ సమితి వ్యవస్థాపకులు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ జై జవాన్ జై కిసాన్ అను నినాదంతో భారతదేశానికి వెన్నుముక లైనటువంటి సైనికులను మరియు రైతులను ఎంతో ప్రోత్సహించి దేశ అభివృద్ధికై తోడ్పడిన మహా వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వివేకానంద పాఠశాల వ్యవస్థాపకులు ఆకారపు విశ్వనాథం విచ్చేసి శాస్త్రిహా అత్యంత నిజాయితీ పరుడని దేశరక్షణకై వారు చేసిన కృషి, ప్రయత్నాలు మర్చిపోలేనివని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పుర ప్రముఖులందరితో నేతాజీ సేవా సమితిహాప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్ జై జవాన్ జై కిసాన్ మరియు జోర్సే బోలో ప్యార్ సే బోలో శాస్త్రీజీ శాస్త్రీజీ అంటూ నినాదాలు చేయించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి



ఉపాధ్యక్షులు లక్ష్మణ్, కోశాధికారి మైసరోహిత్, ఉప కార్యదర్శి గంగాధర్,కన్వీనర్ భోనగిరి లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ వొబ్బిలి శెట్టి రామకృష్ణ, భారత్ వికాస్ పరిషత్ సౌత్ రీజినల్ సెక్రెటరీ వివి నాగేందర్ ,కీర్తన రెడ్డి, శోభన్ బాబు, బొడ్ల వెంకటయ్య, రఘుపతి,నారాయణ, సంజీవ, కొడారి నాగేందర్ రావు, సోమయ్య జంపాల, హనుమంతు,మాస్టర్ రుద్రాన్ కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు.



**కొత్తగూడ, అక్టోబర్ 02 (మేజర్ న్యూస్ (సూర్య)** కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వారు మాట్లాడుతూ... ఈ దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహానుభావులు దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన మన గాంధీ,దేశ శాంతి భద్రతల కోసం శాంతి శాంతి అనే భావన కలిగిన వారు అహింసా వాది వారిని స్మరించుకోవడం భారత దేశ ప్రజల అదృష్టం అంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి సీనియర్ జిల్లా నాయకులు కందిమల్ల మధుసూదన్ రెడ్డి,కొత్తగూడ బ్లాక్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లు రమేష్.ఇర్ప రాజేశ్వర్ మాజీ సర్పంచ్, హలవాత్ సాలుకి సురేష్ మాజీ ఎంపిటిసి కొత్తగూడ, కొత్తగూడ అధ్యక్షులు గుమ్మడి సమ్మయ్య, కొత్తగూడ ఉపాధ్యక్షులు వెలుదండి వేణు. నోముల ప్రశాంత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ యూత్ జిల్లా కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బీరెల్లి సతీష్. మీరా పాషా,అనిల్, బాలరాజు, దేవర శ్యాంసుందర్, తదితరులు గాంధీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు

# బ్రిటిష్ పాలన నుండి విముక్తి కల్పించిన గాంధీజీ: నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి

### -మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ

**దుగ్గొండి అక్టోబర్ 2 (మేజర్ న్యూస్)** :మండలంలోని గిర్నిబావి పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలను దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రెల్ల బాబు అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.. భారతదేశాన్ని 150 సంవత్సరాలు పరిపాలించిన బ్రిటిష్ వారిని సత్యం, అహింస, సత్యాగ్రహంఅనే నినాదంతో భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపై నడిపించి దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన ఘనత గాంధీజీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరి కిరణ్ రెడ్డి ,ఒలిగే నర్సింగరావు ,నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ దంజ్య నాయక్ ,మండల %ాజ% సెల్ అధ్యక్షులు మాదాసి సాంబయ్య ,మండల సీనియర్ నాయకులు



అనువుల రాజిరెడ్డి ,వెంకటాపురం తాజా,మాజీ సర్పంచ్ ఇంగోలి రాజేశ్వర్ రావు ,నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ,మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తకొండ రవివర్మ, పెండ్లి వెంకటేశ్వర్లు పొగాకు వెంకటేశ్వర్లు, జంగిలి రవి, కోరి రాజేష్, లకిడి రాజు, సుధాకర్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత అవతారంలో చిన్నారి శ్రీ ద్రితి



**వరంగల్ ప్రతినిధి అక్టోబర్ 2 సూర్య న్యూస్:** దేవి శరన్నవరాత్రులు సందర్భంగా ఓ చిన్నారి దుర్గామాత అవతారంలో పలువురుని అబ్బురపలిచింది. నగరానికి చెందిన చింతం కావ్య శశిధర్ దంపతుల కూతురు శ్రీ ద్రితి దుర్గామాత అవతారంలో నటనతో పాటు హావాభావాలను వ్యక్తపరిచి పాఠశాలలో పలువురుని ఆకట్టుకుంది.చదువుతో పాటు భక్తిశ్రద్ధలను తనతో సమానంగా పాటిస్తుందని శ్రీ ద్రితి తల్లి కావ్య తెలిపింది. దేశభక్తి సంబందించిన పంద్రాగస్టు రిపబ్లిక్ డే ఇతరత్రా ఆటపాటలో అన్ని రకాల వేషాలకు ఆనందంగా పాల్గొంటుందని వివరించింది.ఇటీవల పూర్తయిన గణపతి నవరాత్రులు ప్రస్తుతం దేవి నవరాత్రులు ప్రతినిత్యం తనతో పాటు పూజలకు కూర్చుంటదని తల్లి కావ్య ఆనందాన్ని వ్యక్తం చేసింది. ఎవరికైనా కల్పించిన ప్లే స్కూల్ యాజమాన్యానికి టీచర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మిక మహాసభను జయప్రదం చేయండి

### బిఎన్అర్ కెఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకోండ సంపత్

**వరంగల్ ప్రతినిధి అక్టోబర్2 సూర్య** భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం కోసం,వారి హక్కుల సాధన కోసం అలుపెరగ కుండ నిరంతరం పోరాటం చేస్తున్న బిఎన్అర్ కెఎస్ సంఘం యొక్క 5వ మహాసభను జయప్రదం చేయాలని వరంగల్ జిల్లా సమావేశంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి,వరంగల్ జిల్లా ఇంచార్జి వేములకోండ సంపత్ పిలుపునిచ్చారు.సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న ముఖ్య అతిథిగా పాల్గొని కార్మిక మహసభ ను ఉద్దేశించి జిల్లా,మండల కార్మిక కమిటీల బలోపేతం,సంఘ అభివృద్ధి పై పలు విషయాలు సంఘ నాయకులకు కార్మికులకు తెలియపరుస్తారని అన్నారు. మహసభ కు కార్మికుల ను జిల్లా,మండల స్థాయిలో నాయకులు సమావేశాలు నిర్వహించి అధిక సంఖ్యలో కార్మికులను తరలించాలని కోరారు.ఈ సందర్బంగా మాట్లడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ రంగాల కార్మికుల కు తీరని అన్యాయం చేస్తూ కార్పోరేట్ వ్యవస్థ కు కార్మికుల ను బానిసలను చేసే ప్రయత్నం చేస్తుంది అన్నారు.దోచుకొనే వాడిని దొర ను చేస్తూ కష్టం చేసే వారి కడుపు కొట్టే విధంగా ప్రభుత్వాల తీరు ఉందని అన్నారు.కార్పోరేట్ సంస్థల పై ఉన్న ప్రేమను ఎండకట్టి కార్మిక హక్కులను



సాధిస్తూ,సంక్షేమ పథకాలు నిజమైన కార్మికుల కు అందేల ప్రభుత్వాలపై ఒత్తడి చేయాలన్నారు.ఇప్పుడున్న అవసరాల రిత్య మరణ,జనన ఇన్సూరెన్స్ పెంపు, పెన్షన్ పొందుటకు ముందుకు నడువలన్నారు. బిఎన్అర్ కెఎస్ సంఘంతో కలిసి ఇతర సంఘాల కార్మికులు,నాయకులు సమస్యల సాధన కై కార్మికులందరు కలిసి మోస పూరిత ప్రభుత్వాలను ఎండ కట్టడానికి కార్మికులు ఏకం కావాలని పిలుపునిచ్చారు.కార్మిక సంక్షేమ పథకాల సాధనే లక్ష్యంగా జిల్లా, మండలాల్లో బిఎన్అర్ కేఎస్ కమిటీలను ఇంకింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ నెల 5న హన్మకొండ లో జరిగే మహసభ ను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు పసునూరి మధు, భాషా,వక్కల రాజు,వినయ్ అశోక్,సంతోష్,శ్రీనివాస్,బిక్షపతి కిషోర్,నాగరాజు,సంపత్ గణేష్ సుభాష్,వెంకన్న, కార్మిక నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సేవలను గుర్తించి పంచాయతీ కార్యదర్శిని సన్మానించిన గ్రామస్థులు

**ఇనుగుర్తి, అక్టోబర్ 02, మేజర్ న్యూస్ (సూర్య):** ఇనుగుర్తి మండలంలోని లాలు తండా గ్రామ పంచాయతీలో ఐదు సంవత్సరాలు పాటు కార్యదర్శిగా విధులు నిర్వహించి బదిలిపై వెళ్ళిన గండు వినోద్ కుమార్ ను లాలుతండ గ్రామస్థులు,పలు పార్టీల నాయకులు శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ ఉప ఉపసర్పంచ్ నరేందర్ మాట్లాడుతూ లాలుతండా గ్రామ అభివృద్ధిలో



వినోద్ కుమార్ సేవలు మరువలేమన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సారిక,మాజీ సర్పంచ్ రామన్న,మాజీ ఎంపీటీసీ భూక్య భద్రమ్మ మీటు నాయక్,మాజీ వార్డ్ సభ్యులు సంతోష్,వెంకన్న,దేవేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతదేశ మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**కాజీపేట అక్టోబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య)** తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జె. ఏ. సి ఆధ్వర్యంలో కాజిపేట ఇ.ఎల్.ఎస్ రైల్వే కాలనీ కూడలిలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి పూలమాలవేసి వారి పాదాలచెంత విడిపూలను సమర్పించిన జయంతి ని పురస్కరించుకొని వక్తలు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి భారతదేశ ప్రథమ రైల్వే శాఖమంత్రిగా ఉన్న ఒకానొక సమయంలో రైలు ప్రమాదం జరిగినపుడు రైల్వే మంత్రిత్వశాఖకు బాధ్యత వహిస్తూ మంత్రిపదవికి రాజీనామ చేసారని... భారతదేశ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో దేశంలో ఆహరకొరత ఏర్పడినపుడు ఇతర దేశాలలో నుండి ఆహారదాన్యాలను దిగుమతి చేసి దేశ ప్రజలకు ఆహారాన్ని అందించడమే కాక దేశానికి వెన్నముఖ రైతేనని దేశ రక్షణకు జవాన్ కాపలా ఉంటే... దేశ ప్రజలకు కడుపునింపేవాడు కిసాన్ అని జై జవాన్...! జై కిసాన్...!! నినాదం ఇచ్చారాని... ఇతరదేశాలు భారతదేశానికి ఒక పొట్టివాడు చేతకాని ప్రధానిని ఎన్నుకున్నారని హేళన చేసినా వారు దానిని చిరున్నావ్వుతో సమాధానం ఇచ్చి పాకిస్తాన్ తో యుద్ధం వస్తే కాశ్మీర్ బాడర్లో మీలాటరీ టెంట్ల కింద ఉంది యుద్ధం పూర్తి అయ్యేవరకు అక్కడే ఉండి మనదేశ మీలాటరీ సైన్యానికి దైర్యం గా నిలబడి యుద్ధంలో గెలిచి పొట్టివాన్ని కాదు గట్టివాన్ని అని సరైన సమాధానం ఇచ్చిన మహానుభావుడు అని భారతదేశానికి ప్రధానమంత్రి గా చేసినప్పటికి... ఒక స్వంత ఇళ్ళు కూడ లేని నిజాతి పరుడని అలాంటి నిజాయితీ పరులగురించి ఈ తరాలకు తెలియచేయాలనీ వారి మార్గంలో అందరూ నడవాళని అన్నారు, ఈ కార్యక్రమం లో తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జె. ఏ. సి కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కోండ్ర నర్సింఘూరావు, రిటైర్డ్ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ సెక్రెటరీ గుర్రపు సుధాకర్, ఎమ్.కె. మూర్తి, ఏ. శ్రీనివాస్,వి. నాగేష్, పి.రవీందర్, వి. తిరుపతి, డి. రవీందర్, పి. రమేష్, ఎప్పేజర్, జి. రాజలింగం, టి. సారయ్య, బి. శివ, కరుణాకరా చారీ, నాగపూరి రాజయ్య, డి. వెంకట్, అమరనాథ్, అశోక్ పాల్గొన్నారు.

## పోచారం గ్రామంలో ఉపాధి హామీ పనుల గుర్తింప పై గ్రామసభ...

### జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు...

### హాజరైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు...



**పరకాల రూరల్ అక్టోబర్ 2 మేజర్ న్యూస్:** పరకాల మండలం పోచారం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రాబోయే సంవత్సరంలో చేపట్టవలసిన పనులపై గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు హాజరయ్యారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ గాంధీజీ ఆశయాల మేరకు ప్రభుత్వం గత 15 రోజుల నుండి గ్రామాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అలాగే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరం లో చేపట్ట బోయే పనులను గుర్తించడానికి గాను గ్రామ సభ నిర్వహించడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమ ప్రత్యేక అధికారి శ్రీనివాసస్వామి, ఈసీ రజనీకాంత్, పంచాయతీ కార్యదర్శి యం. శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ మురళి ఎ.యన్.యం , ఆశాలు , అంగన్వాడీ టీచర్లు రేషన్ డీలర్ విఓఏ మాజీ యంపీటీసీ కోరె రమేష్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# చదువు కు పేదరికం అడ్డు కాదు...









## పేదరికంలో పుట్టి నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన. బోడ సునీల్ కుమార్..

### డీఎస్సీ కి ఎంపికైన సునీల్ కుమార్ కి పలువురు అభినందనలు...

**పరకాల రూరల్ అక్టోబర్ 2 మేజర్ న్యూస్:** పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన బోడ శ్రీహరి .సరస్వతి.దంపతుల చిన్న కుమారుడైన బోడ సునీల్ కుమార్ చదువు కు ఉద్యోగం సాధించడానికి పేదరికం అడ్డు కాదు అనే లక్ష్యంతో ఇంటర్ లో తన తండ్రి మృతి చెందిన ఆర్థిక ఇబ్బందులు తలెత్తిన వెనకాడకుండా అన్న బోడ అనిల్ కుమార్ సహకారంతో చదివే లక్ష్యంగా ఎంచుకొని నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు



సాధించడం జరిగింది. మొదటగా 2019 సంవత్సరంలో సునీల్ కుమార్ జూనియర్ పంచాయతీ కార్యదర్శి గా రాయపర్తి మండలంలో విధులు నిర్వహించడం జరిగింది. విధులు నిర్వహిస్తూ గ్రూప్ 4 జాబు సాధించి పోలీస్ డిపార్ట్మెంట్ వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి సీసీగా మూడు సంవత్సరాలు విధులు నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయ ఉద్యోగమే ధ్యేయంగా ఎంచుకున్న సునీల్ కుమార్ 2023 సంవత్సరంలో గురుకులంలో టీజీటీ మ్యాథమెటిక్స్ ఉద్యోగం సాధించి వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంసలు పొందడం జరిగింది. అనంతరం డీఎస్సీ 2024 ఫలితాలలో స్కూల్ అసిస్టెంట్ గణితంలో ఉద్యోగం సాధించి నాగారం గ్రామంలో నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఏకైక వ్యక్తిగా నిలిచారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ రెక్క ఆడితే గాని డొక్కాడని నిరుపేదరికంలో పుట్టిన ఉన్నత చదువులు చదవడానికి ప్రోత్సహించిన మా అన్నయ్య అనిల్ కుమార్ పోద్బలమే ఈ ఉద్యోగాలు సాధించడం జరిగిందని మా తండ్రి మరణానంతరం చదువు ఆపేసిన మా అన్నయ్య ఎంతో పట్టుదలతో చదివి టీచర్ ఉద్యోగం సాధించి మా తమ్ముడిని కూడా ప్రయోజకుడ్ని చేయాలని దృఢ సంకల్పంతో బాధ్యతలు తీసుకొని ముందుండి నన్ను నడిపిం చారని నేను నాలుగు ఉద్యోగాలు సాధించడానికి ఈ స్థాయికి ఎదగడానికి మా అన్నయ్య అనిల్ కుమార్ నాకు ఆదర్శమని తెలిపారు.చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించడానికి పేదరికం అడ్డు కాదు అని వారు అన్నారు.

# ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్వర్యలో మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలు







## ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్

**తొర్రూరు అక్టోబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య)**తొర్రూరు మున్సిపాలిటీ పరిధి లోని చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ సెంటర్లోని మహాత్మునికి పూలమాల సమర్పణ కార్యక్రమాన్ని అధ్యక్షులు మచ్చ సురేష్ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి బోనగిరి శంకర్ కోశాధికారి చిదిరాల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు బిజ్జాల అశోక్, కూరపాటి సోమయ్య సహాయ కార్యదర్శి చిదురాల రవి మాజీ, ఇమ్మడి రాంబాబు వనమాల ప్రకాష్ అధ్యక్షులు రేవూరి నర్సయ్య దారం ప్రసాద్, సలహా కమిటీ సభ్యులు పెరుమాల చక్రపాణి వదిన పల్లి అనిల్ కుమార్ గుండాల నరసయ్య, రేవూరి వెంకన్న చలువాది సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు రేవూరి శ్రీనివాస్ మిన్న కంటి శ్రీనివాస్, దీకొండ శ్రీనివాస్, చిదురాల నవీన్, బోనగిరి వెంకన్న బిజ్జాల ప్రసాద్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బతుకమ్మ సంబరాలు

**పెద్ద వంగర అక్టోబర్ 2సూర్య మేజర్ న్యూస్**పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామంలో సంబరాలు. బొడ్డెమ్మ పండగ అనేది ప్రాంతాల వారిగా కొన్ని కొన్ని మార్పులు చోటుచేసుకున్నాయి. కొన్ని ప్రాంతాలలో అమావాస్యకు ఐదు రోజుల ముందు బహుళ దశమి తిధి నుండి ప్రారంభిస్తే ఇంకొన్ని ప్రాంతాలలో మూడు రోజుల ముందు బహుళ ద్వాదశి నుండి బొడ్డెమ్మను పేర్చుకుంటారు. ఇంకొన్ని ప్రాంతాలలో భాద్రపద బహుళ అమావాస్య (మహాలయ) ముందు ప్రారంబమై ఈ తొమ్మిది రోజులు బొడ్డెమ్మను పూజించి, ఆడి పాడి తొమ్మిదవ రోజున అంటే మహాలయ అమావాస్య రోజున నిమజ్జనం చేస్తారు. మహాలయ అమావాస్య నుంచి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు బతుకమ్మను జరుపుకుంటరు. తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో బొడ్డెమ్మను నాలుగు రకాలుగా తయారుచేస్తారు.'బొడ్డెమ్మ' అనే పేరుకు 'బొట్టె', బొడిప', పొట్టి అనే పర్యాయ పదాలు ఉన్నాయి. 'బొడ్డ' అనే పదానికి 'అత్తిచెట్టు' అనే మరో అర్థం కూడా ఉంది. దీన్నే మేడిచెట్టు, ఉదంబర చెట్టు అని పిలుస్తారు. సాధారణంగా సంతానం కలగాలని, వివాహం కుదరాలని ఉదంబరాన్ని పూజిస్తుంటారు. ఆపరంగా ప్రకృతిని కూర్చి ఈ ఉదంబర / మేడి పూజనే 'బొడ్డపూజ' గా మారి ప్రచారం పొందిందని అనుకోవచ్చు. బొడ్డెమ్మ ఆటపాటలను 'గర్బో' నృత్యంతో పోల్చవచ్చు. 'గర్భో' అంటే 'గొబ్బి' అని ఒక అభిప్రాయం. గొబ్బిరీతిలో బొడ్డెమ్మ కూడా కన్నెపిల్లలు, పిల్లలతో పూజలందుకుంటుంది. గిరిజనులు నిర్వహించే పండగలలో 'కన్నెపిల్లలు, బాలికలు ఎంతో సంబురంగా తమ పెళ్లి ఘనంగా, మంచిగా జరగాలని కొలిచే పండగ 'థీజ్ పండగ'. ఈ పండగను కూడా 9 రోజులు (ఇంచుమించు) కన్నెలు నిర్వహిస్తారు. ఈ 9 రోజులు సాయంకాలం ఆడి పాడుతుంటారు. థీజ్ పండగకు బొడ్డెమ్మ, బతుకమ్మ పండగలకు కూడా పోలిక ఉందని చెప్పవచ్చు.

అక్టోబరు మొదటివారంలో ఈ రాశులకు అఖండ ధనయోగం
"అక్టోబరు మొదటివారంలో ఈ రాశులకు అఖండ ధనయోగం"
బొడ్డెమ్మను తయారు చేసుకునే విధానాన్ని బట్టి నాలుగు రకాలుగా ప్రాంతాల వారిగా తయారు చేస్తారు అవి

1. పీట బొడ్డెమ్మ
2. గుంట బొడ్డెమ్మ
3. పందిరి బొడ్డెమ్మ
4. బాయ బొడ్డెమ్మ



పీట బొడ్డెమ్మ చెక్కపీటపై పుట్టమన్నును ఐదు దొంతర్లుగా వేస్తూ పైన కలశాన్ని పెట్టడం 'పీట బొడ్డెమ్మ' ప్రత్యేకత. పీట బొడ్డెమ్మ పీట బొడ్డెమ్మను చెక్కపీటపై పుట్టమన్నుతో చేస్తారు. పుట్టమన్నుతో ఐదు దొంతరులుగా గుండ్రంగా ఒకదానిపై ఒకటి వేస్తారు. దొంతర్లలో అడుగున ఉన్నది పెద్దదిగా మిగిలినవి చిన్నవిగా వరుసకమంలో ఉంటాయి. దీని చుట్టూ మళ్ళీ ఐదు పెడుతారు. గిన్నెలో బియ్యం పోసి పసుపు ముద్ద గౌరమ్మను అందులో పెట్టి పసుపు కుంకుమ అలంకరిస్తారు. ఆ గిన్నెను బొడ్డెమ్మ శిఖరభాగాన ఉంచుతారు. ఈ విధంగా చేసిన బొడ్డెమ్మ చుట్టు తిరుగుతూ సాయంకాలం వేళ ఆట ఆడి దేవుని ముందు పెడతారు. చివరిరోజు పీట మీద నుండి బొడ్డెమ్మను తొలగించి నీటిలో నిమజ్జనం చేస్తారు.

## పిడుగు పాటు గురైన వ్యక్తి



**కొత్తగూడ, అక్టోబర్ 02 (మేజర్ న్యూస్ (సూర్య)** కొత్తగూడ మండలంలోని మొండ్రాయిగూడెం గుట్టకింది తండ కు చెందిన బానోత్ బాలు(35)అనే వ్యక్తి బుధవారం సాయంత్రం ఇంటి వద్ద ఉన్న సమయం లో ఆకస్మికం గా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడడంతో తన ఇంటి సమీపంలో లోనే పిడుగు పడడంతో ఆప్రభావానికి లోనై ఆపస్మారక స్థితి లోకి వెళ్లగా కుటుంబ సభ్యులు బంధువులు అతడిని కొతగూడ లోని ప్రభుత్వ ప్రాధమిక కేంద్రానికి తీసుకువెళ్లారు అక్కడ ప్రాధమిక చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన వైద్యం కొరకు నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా పిడుగు పాటుకు గురైన బాలు ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ప్రాధమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గాంధీ జయంతి



**మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 02, మేజర్ న్యూస్ (సూర్య):–** మహబూబాబాద్ పట్టణంలో నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీ జయంతి ఉత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి లక్ష్మణ్ నాయక్ గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. తధానంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజం గాంధీజీ కాంక్షించిన అహింసా మార్గాన్ని అనుసరించినట్లయితే ప్రపంచము శాంతితో అహింసతో ముందుకు వెళ్లే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. గాంధీజీ భారత దేశంలో అనేక ఉద్యమాలు అహింస మార్గంలో చేసి భారతదేశాన్ని స్వాతంత్రాన్ని సాధించడంలో ఎనలేని కృషి చేశారని గాంధీజీని కొనియాడారు. ఆయన అనుసరించిన అహింసా మార్గమే నేడు ఆధునిక దేశాలలో అనేక దేశాలకు మార్గదర్శకంగా నిలిచిందని కొనియాడారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు హాజరై గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది.



## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు..

**మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 02, మేజర్ న్యూస్(సూర్య):** ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య జిల్లా మాజీ అధ్యక్షులు నాల లక్ష్మీ నరసింహ రావు మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఉద్యమ కాలంలో మహాత్మా గాంధీ కృషి మరువలేనిదని జాతి ఐక్యతకు కృషి చేసిన మహానుభావుడు మహాత్మా గాంధీ అని ఆయన కృషిని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల మహబూబాబాద్ అధ్యక్షుడు గిరిధర్ గుప్తా పట్టణ అధ్యక్షుడు ఇమ్మడి కృష్ణమూర్తి యువజన సంఘం అధ్యక్షుడు మాశెట్టి రవికుమార్ జిల్లా యువజన సంఘం కోశాధికారి నాళ్ల వేణుగోపాల్ మాలే శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు...



**కేసముద్రం, అక్టోబర్ 2, మేజర్ న్యూస్ (సూర్య):** కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఆడుతున్న ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలకు తరలి వెళుతున్న నాగనబోయిన సునీతా వెంకటేశ్వర్లు, నూకల సింధు యాదవ్, వర్ణిక యాదవ్, భోజనపల్లి శారద, హరిదాసు కవిత, దీపిక, వద్ది సుజాత,

## అప్పుడే వచ్చెను ఉయ్యాలో... బతుకమ్మ పండుగ ఉయ్యాలో...





**ఇనుగుర్తి, అక్టోబర్ 02, మేజర్ న్యూస్ (సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రజల అతిపెద్ద పండుగ దసరా.దేవి నవరాత్రుల సమయంలో తెలంగాణ ప్రజలు జరుపుకునే అత్యంత ముఖ్యమైన పువ్వుల పండుగ బతుకమ్మ.బతుకమ్మ పువ్వుల పండగే కాదు పాటల పండుగ,ఆటల పండుగ,కోలాటాల పండుగ అన్నింటికి మించి మహిళలకు,ఆడపిల్లలకు,ఆడపడుచులకు ఆటల విడుపు పండగ.ప్రకృతిని ఆరాధించే పండుగ బతుకమ్మ. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ఇతర రాష్ట్రాలకు తెలియజేస్తూ తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుపుకుంటారు.తొలి రోజైనా ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా ఇనుగుర్తి గ్రామ ఆడపడుచులు,మహిళలు,ఆడపిల్లలు రంగురంగు పూలతో బతుకమ్మలను అలంకరించి,నూతన వస్త్రాలు ధరించి ప్రతి వీధి వీధి నుండి సమూహంగా బయలుదేరి సమీప చెరువు ప్రాంగణానికి చేరుకొని అమ్మలక్కలు అందరూ ఒకచోట చేరి బతుకమ్మలన్నింటిని ఒక దగ్గర పేర్చి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి గౌరీ దేవిని పూజించారు.అనంతరం బతుకమ్మ పాటలతో,జానపద గేయాలతో,మహిళల కోలాటాల నడుమ ఆడుతూ పాడుతూ ఆనందంగా బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు.తర్వాత బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు.

## ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు





**శాయంపేట :** మండలంలోని 24 గ్రామాల్లో బుధవారం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకులను మహిళలు అంగరంగా వైభవంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో ఆయా గ్రామాలలోని ఆలయ ప్రాంగణాలలో బతుకమ్మ ఆటలు ఆడారు. డిజె సాంగ్స్ నడుమ కోలాటాలు ఆడారు. ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. శాయంపేట గ్రామంలోని శ్రీ శివమార్కండేయ శ్రీమత్స్యగిరి స్వామి ఆలయాల వద్ద వివిధ గ్రామాల్లోని ఆలయాల ఆకతాయలు రాకుండా ఎస్సై ప్రమోద్ కుమార్ ఏఎస్సై కుమారస్వామిలు పోలీస్ బందోబస్తు నిర్వహించారు మండల కేంద్రంలోని శ్రీమత్స్యగిరి స్వామి ఆలయంలో పంచాయతీ కార్యదరి మడికొండ రత్నాకర్ సిబ్బంది విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## మహాత్మా గాంధీ సేవలు మరువలేనిది



**పర్వతగిరి (అక్టోబర్ 2) సూర్య న్యూస్** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం పర్వతగిరి మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. దేశానికి గాంధీ చేసిన సేవలను మరవలేనివని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ పాక శ్రీనివాస్ , డి ఆర్ డి ఏ అదికారి బిక్షపతి, ఈసీ రాజు,మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ రూపేష్ , సీనియర్ అసిస్టెంట్ దుర్గా ప్రసాద్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అభ్యుదయ యువజన సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



**పర్వతగిరి ( అక్టోబర్ 2 )సూర్య న్యూస్**పర్వతగిరి మండల కేంద్రంలో అభ్యుదయ యువజన సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బైరి రాజశేఖర్, ఉపాధ్యక్షుడు పుల్లూరు రజనీకాంత్ మరియు సంఘం సభ్యులు అఖిల్, శివ, అభిషేక్, గణేష్, రంజిత్, శివ సాయి, విష్ణు, నవాబ్, సన్నీపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిన్నింటి అనిల్ రావ్, జాటోత్ శ్రీనివాస్, కూసం రామ్ చంద్రు, సునీల్ రావు, టిఆర్ఎస్ నాయకులు మాడుగుల మాడుగుల రాజు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

### పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి

**మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 02, మేజర్ న్యూస్(సూర్య):** ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్నటువంటి అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని పిఆర్టియు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం స్థానిక బాలాజీ గార్డెన్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 52 సంవత్సరాలుగా పిఆర్టియు అనేక ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించిందని ఆయన అన్నారు. గత పిఆర్సి లలో మంచి ఫిట్మెంట్ ఇప్పించడానికి పిఆర్టియు కృషి చేసిందని, ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీ పదోన్నతులను 20వేల మందికి ప్రమోషన్లు 30 వేల మందికి బదిలీలు జరగడానికి పిఆర్టియు కృషి చేసిందని ఆయన అన్నారు. ఇటీవల ప్రభుత్వానికి విన్నవించి ప్రభుత్వ పాఠశాలకు ఉచితంగా కరెంటు సరఫరా చేయడానికి జీవో తీసుకువచ్చిందని, పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉన్నటువంటి పరిస్థితుల్లో పారిశుద్ధ్య కార్మికుల నియామకానికి పిఆర్టియు కృషి చేసిందని ఆయన అన్నారు.రేషనలైజేషన్ సంబంధించి అసంబద్ధంగాఉన్న జీవో నెంబర్ 25ను తప్పనిసరిగా సవరించి పాఠశాలలకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అనుకూలంగా ఉండేలా సవరణలతో త్వరలో తీసుకొస్తుందని ఆయన అన్నారు. పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలు, మంచి ఫిట్మెంట్తో పిఆర్సి త్వరలో ఇప్పిస్తామని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వాన్ని ఒప్పించిసిపిఎస్ రద్దు చేపిస్తామని, ఉపాధ్యాయులకు సర్వీస్ నిబంధనలు తీసుకువచ్చి ఎంఈఓ డైట్ లెక్చరర్ డిప్యూటీ డి ఓ వంటి ప్రమోషన్లు వచ్చేలా కృషి చేస్తామని, కేజీబీవీ ,గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు, అనేక సంక్షేమ గురుకుల



పాఠశాలలో ఉన్నటువంటి ఉపాధ్యాయ సమస్యలు అయినటువంటి హెల్త్ కార్డులు జీరో వన్ జీరో వేతనాలు వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు సంకా భద్రీనారాయణ,ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మందల తిరుపతిరెడ్డి,ఫలిత శ్రీహరి, వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈదునూరు రవీందర్ రెడ్డి, అబ్దుల్ గఫార్ ,ములుగు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేం యాకుబ్ రెడ్డి ,శ్రీరంగం, జనగామ జిల్లా శాఖ బాధ్యులు కొల్ల మహిపాల్ రెడ్డి రాష్ట్ర బాధ్యులు కుడితి ఉపేందర్ రెడ్డి గారు, టి మురళీధర స్వామి గారు బి గీత గారు వై.ఉమాదేవి గారు శ్రీధర్ గారు హల్యా నాయక్ గారు పెరుమాండ్ల రామ్మూర్తి గారు వై గాయత్రి గారు, ఆర్ యాకయ్య, గారు ఆకారపు వెంకటేశ్వర్లు గారు కే వెంకటరెడ్డి గారు రాంజీ గారు, సుజాత గారు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు జిల్లా రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు ఇష్టమైన పండగ బతుకమ్మ





**ఖానాపూరం అక్టోబర్ 02,సూర్య మేజర్ న్యూస్** ఖానాపూరం మండలం వ్యాప్తంగా అంగరంగ వైభంగా బతుకమ్మ సంబరాలు మొదలు ఆడపడుచులకు ఇష్టమైన పండగ బతుకమ్మ బుధవారం రోజులు మొదటి రోజులు ఎంగిలిపులా బతుకమ్మ' ,బతుకమ్మ పండుగను తెలంగాణా రాష్ట్రంలో ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ బతుకమ్మ (గౌరి) పండుగ లేదా సద్దుల పండుగ దసరాకి రెండు రోజుల ముందు వస్తుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగాహప్రకృతి పండుగ బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ. ప్రపంచమంతా పూలతో దేవుడినిపూజిస్తే ఆ పూలనే పూజించే అరుదైన సంస్కృతి తెలంగాణలో బతుకమ్మగా పండగ .ఈ పండుగ వర్షాకాలపు చివరిలో, శీతాకాలపు తొలి రోజులలో వస్తుంది. ఈ పండగ అంటే తెలంగాణ మహిళలకు చాలా ఇష్టం తిరొక్క పువ్వులతో రకరకల పువ్వులతో బతుకమ్మ పేర్చి ఆడపడుచులు ఆనందోలతో నృత్యాలు చేస్తూ బతుకమ్మ పాటలు పాడుతూ వారి సంతోషన్ని వ్యక్తం చేశారు.

## సందడిగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు.





**కొత్తగూడ సెప్టెంబర్ 02 (మేజర్ న్యూస్ (సూర్య)** కొత్తగూడ మండల వ్యాప్తంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. మహిళలు తిరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు. ఆయా గ్రామాలలో ఉండబడినటువంటి ఆలయాల వద్ద చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలంతా బతుకమ్మ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు.

## సిపిఎం పట్టణ జోన్ల నూతన కమిటీలు ఎన్నిక





భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 02 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు భూపాలపల్లి పట్టణ జోన్ల మహాసభలు 2వ రోజు విజయవంతంగా జరిగాయని సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు తెలిపారు. ఈ మహాసభల కు ముఖ్య అతిధిగా బందు సాయిలు, నాయకులు వెలిశెట్టి రాజన్న పాల్గొని మహాసభకు హాజరైన 150 మంది ప్రతినిధులతో ఏకగ్రీవంగా భూపాలపల్లి పట్టణ జోన్ల నూతన కమిటీని ఎన్నుకున్నారు. జోన్ వన్ కార్యదర్శిగా గడప శేఖర్, కమిటీ సభ్యులుగా, చిన్న రజాక్, ఎండి పెద్ద రజాక్, లింగయ్య, బిక్షపతి , వసంత, సుజాత, మహేందర్, గోవర్ధన్, ఓదెలు, నరేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జోన్ 2 నూతన కార్యదర్శిగా ఆకుదారి రమేష్, సభ్యులుగా వంగాల విజయలక్ష్మి, సృజన్, రవికుమార్, రజిత, రజిని, ఉషారాణి, సారయ్య,రోజా, బక్కమ్మ, స్వరూప, పెద్ద పోశం, ఎండి సుభాన్, ఓదెక్క, ఓదెలు, భారతమ్మ, మధునయ్య లను కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన పట్టణ జోన్ల కమిటీలు గా ఎన్నికైన కమిటీ సభ్యులు భూపాలపల్లి పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం, ప్రజల సమస్యల పరిష్కారానికి కొన్ని తీర్మానాలు చేసినారు. భూపాలపల్లి కి రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేసి సింగరేణి, జెన్కో ఆధారిత పరిశ్రమలైన బొగ్గు శుద్ధి కర్మాగారం, ఎరువుల కర్మాగారం, సిమెంటు కర్మాగారం ఏర్పాటు చేసి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,కార్ల్ మార్క్స్ కాలనీ, జవహర్ నగర్ కాలనీ, రాజీవ్ నగర్, బాంబుల గడ్డ, సి ఆర్ నగర్, శాంతినగర్, పాత ఎర్ర చెరువులో గుడిసెలు వేసిన పేద వారందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. భూపాలపల్లి పట్టణంలో బీఈడీ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజ్ , లా కాలేజీలను ఏర్పాటు చేయాలి. వంద పడకల ఆసుపత్రిలో ఆక్సిజన్ ను ఏర్పాటు చేసి , పాము,తేలు వ్యాక్సిన్ లను కార్డియాలజీకి, షుగర్ కు సంబంధించిన పరికరాలను అందుబాటులో తీసుకురావాలన్నారు. సింగరేణిలో భూములు కోల్పోయిన భూనిర్వాసితులు అందరికీ నష్టపరిహారం చెల్లించాలి. దోమలు, కోతులు, కుక్కలు బెడద నుంచి ప్రజలకు రక్షణను కల్పించి, డబల్ బెడ్ రూమ్ లను అర్హులైన వారికి వెంటనే పంపిణి చేయలన్నారు. జర్నలిస్ట్ అందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని, అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయలన్నారు. ఈ తీర్మానాల పరిష్కారానికి రాబోయే కాలంలో ప్రజలను సమీకరించి దశల వారిగా పోరాటాలు నిర్వహిస్తామని భూపాలపల్లి పట్టణ జోన్ల సిపిఎం నూతన కమిటీ నిర్ణయించింది.

## పేకాటరాయుళ్ళ అరెస్ట్

గీసుగొండ అక్టోబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య): కొమ్మాల అంగడి శివారు లో పేకాట ఆడుతున్నరన్న సమాచారంతో సీఐ జి.బాబులాల్ ఆధ్వర్యంలో పేకాట రాయుళ్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వారిలో బాదావత్ బాలు,గట్ల రామచంద్రారెడ్డి,ధరం సోత్ వీర్య, వాంకుడోతు తిరుపతి,గడ్డమీది కుమారస్వామి,దునికి కొమురయ్య,కడారిరాజు, జక్కుల రవి ఉన్నారని, వారి వద్ద నుండి 30వేల 780 రూపాయలు,పేక ముక్కలు,మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని,పోలీసు స్టేషన్ కు తరలించి వారిపై కేస నమోదు చేసినట్లు సీఐ బాబులాల్ తెలిపారు.

## పలు గ్రామాల్లో స్వచ్ఛత హి సేవ గ్రామసభ లు




గణపురం అక్టోబర్ 02 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని గణపురం ధర్మారావుపేట. గాంధీనగర్. బుద్ధారం. గ్రామాల్లో బుధవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో ఎల్ భాస్కర్ హాజరై మాట్లాడారు ముందుగా గాంధీ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పతకం లో 2025-26 ఆర్థిక సంవత్సరం లో చేపట్టే పనుల గుర్తింపు- ప్రణాళిక పై చర్చించారు. గ్రామాల్లో జరిగిన పనుల వివరాలను పంచాయతీ కార్యదర్శులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమం లో.మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్. మాజీ సర్పంచ్ నారగని దేవేందర్ గౌడ్. మాజీ కోఆప్షన్ సభ్యుడు చోటే మియా. పంచాయతి సెక్రటరీ లు విజేందర్. షఫీ, హేమంత్. రాకేష్. టి ఏ లు శ్రావణ్ కుమార్, రాజశ్రీ. నవ్య. ఎఫ్ ఎ, లు దూలం శ్రీదేవి .సుజాత . సారంగం. శారద. తదితరులు పాల్గొన్నారు.



## దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న మండపాలు

**తొమ్మిది రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు**

**అత్యంత భక్తి శ్రద్ధలతో మహిళలు, అమ్మవారి భక్తులు**

మొగుళ్ల పల్లి అక్టోబర్ 2 మేజర్ న్యూస్( సూర్య ): దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొగుళ్లపల్లి మండల కేంద్రంతో పాటు, ఇస్సి పేట తదితర గ్రామాల్లో నవరాత్రి ఉత్సవాలకు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిపించేందుకు వేదికలు సిద్ధమయ్యాయి. తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి, పదవ రోజున అమ్మవారిని నిమజ్జనం గావించడం విశేషం. దేవీ నవరాత్రి ఉత్సవ వేడుకలు నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, పూజలు నిర్వహిస్తుండడం కథ కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా మారిందని ప్రజలు తెలిపారు. ప్రతి ఏటా ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాల్లో అమ్మవారి ప్రతిమను దాతలు గాని, కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించి పూజా కార్యక్రమాలు చేపడుతుంటారు. ఈ సందర్భంగా భైరవభట్ల వెంకటేశ్వర్ల శర్మ మాట్లాడుతూ అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా, గాయత్రి మాతగా, అన్నపూర్ణ దేవిగా, శాకంబరి అవతారంలో, శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా, శ్రీ మహాలక్ష్మి గా, సరస్వతి మాతగా, దుర్గాదేవిగా, మహిషాసుర మర్దిని గా, శ్రీ రాజరాజేశ్వరి దేవిగా పది అవతారాల్లో దర్శనమిస్తుందని తెలిపారు. గ్రామంలోని మహిళలు, భక్తులు ఈ నవరాత్రి ఉత్సవాలలో అత్యంత నిష్ఠతో ఉండి పూజా కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

## దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం



కాశిబుగ్గ 02 అక్టోబర్ మేజర్ న్యూస్ (సూర్య): కాశీబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు ధూపం సంపత్ అధ్యక్షతన ఈరోజు సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది.కన్వీనర్ భయ్య స్వామి, ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, పాల్గొన్నారు. అధ్యక్షులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి రావణాసుర వధ వేడుకలు అంగరంగ వైభవంగా పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్నా మన్నారు. రాజకీయాలకు అతీతంగా కలిసి నిర్వహించుకోవాలని తీర్మానించారు.ఈ సంవత్సరం ఆలస్యంగా మొదలుపెట్టిన సందర్భంగా ప్రజాప్రతినిధులు అధికార యంత్రాంగం జిల్లా మంత్రివర్యులు ఏర్పాట్లు చేయవలసిందిగా కోరారు. మంత్రివర్యులు కొండా సురేఖ ను కలిసి కాశిబుగ్గలో చిన్న వడ్డేపల్లి చెరువుప్రాంతంలో జరిగే బతుకమ్మ, దసరా రావణాసుర వధ ఉత్సవాలు ఏర్పాట్లకు కావలసిన సదుపాయాలపై వినతిపత్రం అందజేసి సహాయ సహకారాలు అందించాలని దసరా కమిటీ వారు కోరనున్నారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణ లత భాస్కర్, గుల్లపల్లి రాజకుమార్, చిలువేరు శ్రీనివాస్, గోరంట్ల రాజు, గోరంటల మనోహర్, వెల్దండి లక్ష్మణ్, మార్త ఆంజనేయులు,రాచర్ల శ్రీనివాస్, సిద్ధోజు శ్రీనివాస్, గుర్రపు సత్యనారాయణ, రామ యాదగిరి,కంచ సంపత్, సిలువేరు థామస్,ఓం ప్రకాష్ కొలారియా,వేముల నాగరాజు, సిందం చంద్రశేఖర్, దేవర ప్రసాద్, వెలిశాల బాబు, బొట్ల సదానందం, క్యాతం రంజిత్ , కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పుష్ప2తో ఐటిసి మంగళదీప్ భాగస్వామ్యం

**అల్లు అర్జున్ ముఖ చిత్రంతో**

**ప్రత్యేకమైనఅగరు బత్తి ప్యాక్ విడుదల**




హైదరాబాద్, సెప్టెంబర్ 02: భారతదేశంలోని ప్రముఖ అగరబత్తిల బ్రాండ్లలో ఒకటైనఐటిసిమంగళదీప్,ప్రముఖ తెలుగు నటుడు అల్లు అర్జున్ నటించిన,త్వరలో విడుదల కానున్నచిత్రం'పుష్ప2:ది రూల్' తో అధికారిక భక్తి భాగస్వామిగా జట్టు కట్టినట్లువెల్లడించింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని,ఐటిసిమంగళ్దీప్ తమకో-బ్రాండెడ్ లిమిటెడ్ ఎడిషన్ మంగళ్దీప్ సెంట్3ఇన్1అగర్బత్తి ప్యాక్ ను విడుదల చేసింది.ఈ సందర్భంగా ఐటిసిలిమిటెడ్ మ్యాచెస్అగర్బత్తి వ్యాపార విభాగ డైరెక్టర్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తాయల్మాట్లాడుతూ ఈ ప్యాక్ మొదట దక్షిణ భారత మార్కెట్లో విడుదలచేయబడుతుందని, తర్వాత ఇ-కామర్స్ చానెళ్ళ ద్వారా భారతదేశ వ్యాప్తంగా ఇతరమార్కెట్లకు విస్తరించ బడుతుందన్నారు. ప్రజలను వారి భక్తి భావముతో అనుసంధానించాలనే మంగళ్దీప్ యొక్క నిబద్ధతనుఈ భాగస్వామ్యంవేడుకగా జరుపుకుంటుం దన్నారు. పుష్ప2జట్టుతో మంగళదీప్ భాగస్వామ్యం అనేది తో శాశ్వత సంప్రదాయాన్ని ఆధునిక సినిమా యొక్క ఉత్తేజకరమైన ప్రపంచంతో సమ్మిళితం చేస్తుందన్నారు. అల్లు అర్జున్ ముఖ చిత్రం తో వచ్చేటటు వంటిపరిమిత-ఎడిషన్ సెంట్3ఇన్1అగరబత్తి ప్యాక్,భక్తులు, అభిమానులను ఆకట్టుకునేలా ఉంటుందని తెలిపారు. మైత్రీ మూవీ మేకర్స్ సహ వ్యవస్థాపకుడు రవి మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం తమ చిత్రం యొక్క స్ఫూర్తినిమంగళదీప్ వారసత్వం యొక్కగొప్ప సంప్రదాయంతో విలీనం చేస్తుందన్నారు.

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో అవసరం

**సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్**



భూపాలపల్లి, టౌన్ అక్టోబర్ 02, మేజర్ న్యూస్ సూర్య : నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జవహర్ నగర్ కాలనీ ఫేస్ 3 లో ఇటీవల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీసి కెమెరాల ప్రాధాన్యతపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్పందించిన కాలనీవాసులు సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోగా బుధవారం స్థానిక సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ సీసి కెమెరాల ఏర్పాటు అభినందనీయమన, ఒక్క సీసి కెమెరా 100 వంద మంది పోలీసులతో సమానమని, సీసి కెమెరాల ఏర్పాటుతో నేరాలు అదుపులో ఉంటాయని ప్రతి వార్డులో సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఎటువంటి లింకులు ఓపెన్ చేయొద్దని, ఓటీపీలు, పాస్ వార్డ్ లు ఎవరికి చెప్పకూడదని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతె వెంటనే సైబర్ సెల్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నూనె రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కాలనీ పెద్దలు సుధాకర్, దేవేందర్, హెచ్ సి శ్రీనివాస్, కానిస్టేబుల్ శ్రీకాంత్, డబ్ల్యూ పీసి శ్యామల తదితరులు పాల్గొన్నారు.